విజయ సింధూరము
రిజిస్టర్డు
స్త్రీల హిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్ ఆఫీసు-ఏలూరు

ఆంధ్రపత్రిక

317137

రసికలాత అండ్ కో
స్థావితముఖం మధ్రము
లంగరు మార్కు
సువాసనగల
నూనెలు అమ్మువారము

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 109 TUESDAY 20th JULY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ అసాధారణాధికారాల స్వీకారం



జులై 15 న పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానముల రాజప్రముఖ్‌గా పాటియాలా మహారాజాచే భారత ఉపప్రధాని, సంస్థానశాఖామాత్యుడు సర్దార్ పటేల్ ప్రమాణస్వీకారం చేయించారు. సర్దార్ పటేల్, రాజప్రముఖ్ పాటియాలా మహారాజు, ఉపరాజప్రముఖ్ కపుర్తలా మహారాజు వరుసగా నిలబడి ఉన్నారు.

రాజ్యాంగంలో కొత్తసెక్షన్ ప్రత్యేక ఆర్డినెన్సు ప్రకటన

శాంతి భద్రతలకు ముప్పు ఏర్పడితే రాష్ట్రగవర్నర్లకు నిరంకుశాధికారాలు

కరాచీ, జులై 18: పాకిస్థాన్ గవర్నర్ జనరల్ మహమ్మదాలీ జిన్నా 1947 వ సంవత్సరపు పాకిస్థాన్ తాత్కాలిక రాజ్యాంగ చట్టంలోని 92 వ సెక్షన్‌కింద 92 (ఎ) అను ఒక కొత్త సెక్షన్‌ను చేర్చవలసినదిగా ఉత్తర్వుచేయుచూ నేడొక ఆర్డినెన్సును జారీ చేసెను; కొన్ని నిర్దిష్టపరిస్థితులలో ఆయా రాష్ట్రములందు మంత్రివర్గములద్వారా గాక, గవర్నర్లనే స్వయంగా పరిపాలన సాగించవలసినదిగా ఆదేశించే అధికారం ఈ ఆర్డినెన్సుకింద గవర్నరు జనరలుకు లభించినది.

అయితే, ఈ ఆర్డినెన్సులో తాత్కాలిక రాజ్యాంగచట్టంలో హైకోర్టుకు ఇవ్వబడిన అధికారములను వేటినీ సవరించుటకు గాని ఉపసంహరించుటకుగాని గవర్నరు జనరలుఅధికారతనుకోలేదు. ఆర్డినెన్సుకు పాకిస్థాన్ రాజ్యాంగచట్ట సవరణ ఉత్తర్వు (1948) అని పేరు పెట్టబడినది. ఉత్తర్వు, జారీచేయబడిన పదుకుణంనుంచే అమలులోకి వచ్చినట్లు, పరిగణింపబడును.

గవర్నర్ జనరల్ రాజ్యాంగచట్టంలో చేర్చవలసిందని ఆదేశించిన 92(ఎ) అనే ఈ కొత్త సెక్షన్ ఈవిధంగా ఉన్నది:-

"యావత్తు పాకిస్థాన్ యొక్కగాని లేక రాజ్యములో ఒకానొక భాగము యొక్కగాని శాంతిభద్రతలకు తీవ్రప్రమాదస్థితి యేర్పడినదని తోచినా, లేదా, రాజ్యాంగచట్టములోని ప్రస్తుత నియమనిబంధనలకు లోబడి రాష్ట్రపరిపాలనను సాగించుట కష్టసాధ్యమని తోచినా, వంటనే ఆయా రాష్ట్రీయ మంత్రివర్గములనుండీ ఇతర సంస్థలనుండీ కోరిన సర్వాధికారములను యథేచ్ఛగా నుపయోగము చేసుకొని తన పేరిట స్వయంగా పరిపాలన సాగించవలసినదిగా గవర్నరుజనరలు ఆయా రాష్ట్రి గవర్నర్లకు ఫర్మానాద్వారా ఆదేశించవచ్చును. ఈ సెక్షన్‌నుఅనుసరించి గవర్నరు జనరలు తాను జారీచేసే ఫర్మానాలో, రాష్ట్రీయమంత్రివర్గములయొక్కగానిలేదా ఇతర సంస్థలయొక్కగాని (న్యాయవిచారణాలయములుతప్ప) అధికారములకు విఘ్నలకు సంబంధించి తాత్కాలికరాజ్యాంగ చట్టంలో ఉన్న ఏ సెక్షన్‌ను అయినా యథావసరంగా సవరించవచ్చును లేదా ఉపసంహరించవచ్చును. అయితే, హైకోర్టుకు చెందిన అధికారములను వేటినీ ఉపసంహరించుటకుగాని, రాజ్యాంగచట్టంలో హైకోర్టు విధులకూ అధికారములకు సంబంధించి చేయబడిఉన్న సెక్షన్‌ను దేనినీ సవరించుటకుగాని గవర్నరుజనరలుకు ఈ ఉత్తర్వులో అధికారము ఇవ్వబడలేదు.

(2) ఈ సెక్షన్‌ను అనుసరించి జారీ చేసే ఫర్మానాను గవర్నర్ జనరలు దిరిమిలాను ఇంకో ఫర్మానాద్వారా సవరించుటగాని లేదా ఉపసంహరించడంగాని చేయవచ్చును.

పశ్చిమజర్మనీరాజకీయభవిష్యత్తు : ముగ్గురు మిలిటరీగవర్నర్ల సమావేశం

నూత్న రాజ్యాంగాన్ని పరిషత్తుద్వారా గాక పశ్చిమ రాజ్యాలే ఏర్పరచాలనే సూచనపై చర్చ

బెర్లిన్, జులై 19: పశ్చిమ జర్మనీకి చెందిన ముగ్గురు మిలిటరీ గవర్నర్లు ఈ వేళ ఉదయం బెర్లిన్‌లోని బ్రిటిషు కార్యాలయంలో సమావేశమవుతున్నారు. వీరు ఏ విషయాలు చర్చిస్తారో ఇంకా అధికారరీత్యా తెలియకపోయినప్పటికీ, 6 పశ్చిమ రాజ్యాలు పశ్చిమ జర్మనీ భవిష్యత్తుపై లండన్‌లో చేసుకున్న ఒడంబడికకు బదులుగా పశ్చిమ జర్మనీకి చెందిన 11 రాష్ట్రాలప్రధానులు సూచించిన ప్రతిపాదనలను చర్చిస్తారని తెలుస్తున్నది. లండన్ ఒడంబడికలో సూచించిన రాజ్యాంగపరిషత్తుద్వారా గాక రాజ్యాంగాన్ని పశ్చిమ రాజ్యాలే ప్రతిపాదించవలెననికిందటివారంలో ఈ ప్రధానులు ప్రతిపాదించారు.

పశ్చిమ బెర్లిన్‌కు సప్లయి సమస్య

పశ్చిమ బెర్లిన్ (పశ్చిమ రాజ్యాల ఆక్రమణ ప్రాంతం)ను సోవియట్ అధికారులు దిగ్బంధం చేయుటవల్ల, పశ్చిమ రాజ్యాలు విమానాల ద్వారా సప్లయిలను అందచేయవలసి వస్తున్నది. ఈ పనికై అమెరికా అప్పటికే 60 స్కైమాస్టర్ విమానాలను పశ్చిమ జర్మనీకి పంపినది. వీటివలన అదనంగా రోజుకు దాదాపు 2 వేల టన్నుల సప్లయిలు పశ్చిమ బెర్లిన్‌కు అందుతున్నవి. ఇదేకాక అక్కడకు జొస్టను పంపే నిమిత్తం బ్రిటన్ ఈ వేళనుంచీ 10 నిమిషాలకు ఒక రవాణా విమానాన్ని పంపబోతున్నది. అమెరికా మరొక 70 విమానాలను పంపుతుందని తెలుస్తున్నది.

రష్యాపై ఆంక్షలు?

"రష్యా మీదనూ, దాని అనుచరుల మీదనూ ఆర్థిక ఆంక్షలను విధించటం అవసరం. బెర్లిన్‌కు విమానమార్గం ఒక్కటే వున్నప్పటికీ, దీనివలన యుద్ధం వచ్చినప్పటికీ ఈ విషయమై త్వరలో ఒక నిర్ణయానికి రావలెను," అని యుద్ధసమయంలో అమెరికన్ యుద్ధవ్యూహ నిర్మాణ శాఖాధికారిగా పనిచేసిన మేజర్ జనరల్ విలియం డానొవన్ నిన్న బెర్లిన్‌లో సూచించాడు.

రైలుమార్గం తొలగింపు

బెర్లిన్‌ను పశ్చిమ జర్మనీతో కలిపే బెర్లిన్-హెల్మ్‌స్టెట్ రైలుమార్గంలో 10 మైళ్ళ పొడుగునరూ నిన్న పట్టాలు తీసివేయబడినవనీ, దీనితో పశ్చిమ బెర్లిన్‌పై పూర్తిగా దిగ్బంధనం జరిగినదనీ గతరాత్రి పశ్చిమ బెర్లిన్‌లోని అమెరికన్ రేడియో ప్రకటించింది. కాని సోవియటు ప్రాంతపు రైల్వే అధికారులు ఈ ప్రాంతంలోని రైలుమార్గంలోని స్లీపర్ కొయ్యలన్నీ చెడిపోయినవనీ, మార్గాన్ని మరమ్మత్తు చేయవలసి ఉంటుందనీ కిందటి వారంలో ప్రకటించారు.

పశ్చిమబెర్లిన్‌కు సప్లయిలను తీసుకు వచ్చే బ్రిటిషు విమానాలను మాజీ జర్మన్ సైమానికదళ సభ్యులు నడుపుతున్నారనీ, వారు 'బాల్టిక్ సైన్యం' అనే పేరుతో రహస్య సంఘంగా ఏర్పడగా, వారినే బ్రిటిషువారు ఉపయోగిస్తున్నారనీ, సోవియట్ అజమాయిషీకింద నడిచే 'నేషనల్ జైటంగ్' లోగడ ప్రకటించి ఉన్నది. జర్మనీలో ఇప్పుడు వాతావరణ పరిస్థితి చాలా క్లిష్టంగా ఉన్నదనీ, స్థానిక పరిస్థితులను బాగా తెలిసినవారు తప్ప మిగిలినవారు విమానాలను దించలేరనీ ఈపత్రిక వ్రాసినది. బ్రిటిషు అధికారులు ఈవార్తలు నిరాధారములని ఖండించారు.

దక్షిణాఫ్రికారష్యా తెగతెంపులు?

జోహాన్సుబర్గు, జులై 18: రష్యాతో గల రాజకీయ సంబంధముల నన్నిటినీ త్వరలో రద్దుచేసి వేసుకొనుటకు, దక్షిణాఫ్రికా (నేషనలిస్టు పార్టీ) ప్రభుత్వం ఆలోచించుచున్నదని "సన్‌డే ఎక్సుప్రెస్" పత్రిక నేడు ప్రకటించుచున్నది. గత ఎన్నికలలో నేషనలిస్టు పార్టీ రష్యన్ వ్యతిరేక ప్రచారం విరివిగా చేసినది.

నార్త్ గ్రాండ్ ట్రంక్‌రోడ్

బెజవాడవరకు సిమెంటు చేయడం గురించి ఆలోచన

సోమవారం ఉదయం రాష్ట్రశాసన సభలో ప్రశ్నోత్తరముల సమయమున, మద్రాసు కలకత్తా రోడ్డుమరమ్మతు, బెజవాడవరకూ సిమెంటురోడ్డు వేయడము గురించి ప్రశ్నలు వేయబడెను.

రఫియుద్దీన్ అహ్మద్ అన్సారీగారి ప్రశ్నకు మంత్రి భక్తవత్సలంగారు సమాధానమిచ్చుచు, యుద్ధకాలంలో అవసరమైన రహదారులకు ప్రభుత్వం 1945 లో అర్థనం చేసుకొన్నదని తెలిపిరి. పంచవర్ష ప్రణాళికలో ఈరోడ్డును బాగుచేయుటకు ఈ క్రింది కార్యక్రమం నిర్ణయమైంది.

(1) 4/6 వ మైలురాయినుంచి 6/11 మైలురాయివరకు రు 3 లక్షల ఖర్చుతో సిమెంటురోడ్డు నిర్మింపబడగలదు.

(2) నెల్లూరుజిల్లాలో రు 2 ల. ఖర్చుతో అవసరమైనచోట్ల బి. టి. పర్చేసింగు చేయబడును. (3) నెల్లూరుసమీపంలో 110 వ మైలునుంచి 112 వ మైలు వరకూ రు 2 లక్షల ఖర్చుతో సిమెంటు కాంక్రీటు జేయబడును.

ఈరోడ్డు బాగుచేయుట అప్పుడే ప్రారంభించబడింది. ఈరోడ్డు విషయమై త్రవ్వనించవలెనని భారత ప్రభుత్వానికి సూచనచేసిరి.

ఈరోడ్డును ప్రభుత్వం తీసుకున్నతర్వాతనే పాడైపోయిందనడం సమంజసం కాదు. అంతకుముందే పాడైనది. యుద్ధావసరాల నిమిత్తం దీనిని కేంద్ర ప్రభుత్వం అధీనంచేసుకుంది.

సలాం: ఈరోడ్డులో చాల భాగం ఆంధ్రదేశంలో వున్నది కాదా? తమిళనాడులోకూడా వుంది.

శ్రీగిరుమల్లి రామస్వామి: బెజవాడ వరకూ ఈరోడ్డుకు సిమెంటువేయ రాదా ఈవిషయమై ఆలోచించగలం.

వివిధ సంస్థానసమాఖ్యలలో ప్రజాస్వామ్యపాలనావ్యవస్థ

రాజప్రముఖులతో సర్దార్ పటేల్ సమాలోచనల పర్యవసానం

సంస్థాన రూపాంతరీకరణంలో ద్వితీయదశ

న్యూఢిల్లీ, జులై 18: భారతప్రభుత్వ సంస్థానశాఖతో సంస్థానకూటముల రాజప్రముఖులూ ప్రధాన మంత్రులూ, రెండురోజులుగా ఇక్కడ జరుపుచున్న సమావేశం నేటితో పరిసమాప్తమైనది. అయితే వీరిలో కొంతమంది సంస్థానశాఖా కార్యదర్శి వి. పి. మీనన్‌గారితో రేపు కూడా సమావేశమై తమ తమ వ్యక్తిగత సంస్థానసమస్యలగూర్చి ఎవరికి వారు విడివిడిగా సంప్రతింపులు జరిపెదరని తెలియుచున్నది. ఈ రెండురోజులూ సంస్థానశాఖా మంత్రియైన సర్దార్ వల్లభాయ్‌పటేలుగారు కూడా సమావేశమునకు స్వయముగా హాజరగుచూ వచ్చిరి.

పేర్వేరు సంస్థానములయొక్క కలయికవలన ఏర్పడిన ఈ సంస్థాన కూటములలో ఆయా పరిపాలనా వ్యవస్థలను అన్నిటినీఅనుసంధించి ఏకీకరించుట ఎట్లు? సంస్థాన కూటములలో పరిపాలనను సంపూర్ణంగా ప్రజాస్వామ్య సూత్రబద్ధం చేయుట ఎట్లు? అన్న ఈ రెండు ప్రశ్నలు సమావేశములో ప్రధాన చర్చనీయాంశములైనవని తెలియుచున్నది.

సంస్థాన కూటములలో తక్షణమే ఈ క్రింది మార్పులను ప్రవేశపెట్టవలెనని సర్వసమ్మతంగా నిర్ణయించబడినది:—

సంస్థానములన్నిటికీ కలిపి ఒక కేంద్ర పౌరపాలక ఉద్యోగిబృందమును సృష్టించవలెను; న్యాయవిచారణశాఖను పరిపాలనాశాఖ ఆధీనం నుండి తప్పించి సంపూర్ణంగా స్వతంత్రం చేయవలెను; ప్రభుత్వలెక్కలనిమిత్తం ఒక స్వతంత్ర ఆడిటర్ జనరల్ను నియమించవలెను; రివిన్యూ వ్యవహారసంబంధమైన వాదులలో అంతిమ తీర్పులు ఇవ్వగలందుకై ఒక రివిన్యూబోర్డును ఏర్పాటు చేయవలెను; ప్రభుత్వోద్యోగులను సమీకరించేందుకు సర్వ స్వతంత్రమైన ఒక పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అప్పగించవలెను. ఈ సంస్థానములలో ఇప్పుడు పనిచేయుచున్న ఉద్యోగస్థులలో నుండి, ప్రాంతములనుండీ ఆర్హులైనవారిని దాని పరిపాలనా వ్యవస్థను సరిదిద్దుటలో పునర్నిర్మించవలెను. ఇందుకొరకు ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పడబడును. ఈ కమిటీకి కొంతమంది జులైన నిపుణులను సలహాదారులు నియమించుటకు భారత ప్రభుత్వం నిర్ణయించినది.

సంస్థాన కూటములలోని ఆయా అంతే

(రెండవ పేజీ చూడుడు)

తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్

మంత్రివర్గ స్థాపనపై ప్రతిష్టంభన:

పాటియాలా, జులై 18: పాటియాలా తూర్పు పంజాబ్ సంస్థానాల సమాఖ్యకు మంత్రివర్గ స్థాపన ప్రయత్నాలన్నీ ఇప్పటి నరకు విఫలమైనవనే చెప్పవచ్చు. ప్రస్తుత ప్రతిష్టంభనను పరిష్కరించడానికి ప్రత్యేక పరిపాలనాధికారిని నియమించడం తప్ప గత్యంతరంలేదనే తోస్తున్నది. ఇట్టి నియామకానికి సంస్థానకాంగ్రెస్ నిరభ్యంతరంగా అంగీకరిస్తుందని ఒక సంస్థానకాంగ్రెస్ ప్రముఖుడు తెలియజేస్తున్నాడు. ఐతే సంస్థానకాంగ్రెస్ సాధారణ సభ్యులకుమాత్రం ఈ ప్రతిపాదన ఏమాత్రం అంగీకారయోగ్యంగాలేదు. (యు. ప్రె.)

ఎన్నికలో ట్రూమన్ గెలిస్తే అధినివేశ ప్రతిపత్తికై దక్షిణరాష్ట్రాల వత్తిడి

నాల్గవ అభ్యర్థి దక్షిణ కెరొలినా గవర్నర్ ప్రకటన

బర్మింగ్‌హాం (అలబామా-అమెరికా.) జులై 18: నిగ్రోలకు పౌరహక్కులనిచ్చే తీర్మానమును డెమొక్రాటిక్ పార్టీ ఆమోదించినందుకు, అతి తీవ్రంగా తిరుగుబాటు చేయనున్న అమెరికన్ దక్షిణరాష్ట్రాలలోని డెమొక్రాట్లు అధ్యక్షపదవి కోటీలకు పేరే అభ్యర్థిని నియమించుటలో, అమెరికాలో దాదాపు 4 వ పార్టీ ఏర్పడి నట్లే ఎంచబడుతున్నది.

దక్షిణ డెమొక్రాట్ల తరపున అధ్యక్షపదవి అభ్యర్థిగా నిలబడబోయే దక్షిణకెరొలినా గవర్నర్ స్ట్రామ్ థర్మాండ్ నేడు ఒక ప్రకటన చేయుచు, తన ప్రత్యర్థి ట్రూమన్ ఎన్నికలలో గెలిచిన పక్షంలో, అమెరికన్ దక్షిణరాష్ట్రాలకు అధినివేశ ప్రతిపత్తి, స్వయం నిర్ణయహక్కు ఇవ్వబడలేనని ఒత్తిడిచేయవలసినదిగా, తన అనుచరులకు తెలియజేసెను.

అబ్దుల్ ఘనీ కురేషు ఉరిశిక్షనిలుపుదల

కరాచీ, జులై 18: డా॥ అబ్దుల్ ఘనీ కురేషికై భారత ప్రభుత్వం విధించిన ఉరిశిక్షను, ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వములు ఈ విషయమై చర్చలు జరిపినదాకా నిలిపి ఉంచుతున్నామని, భారత ప్రభుత్వ మంత్రి గోపాలస్వామి అయ్యంగార్ వాగ్దానం చేసినట్లు, ఘజ్నఫర్ అలీ ఖాన్ తెలియజేస్తేను.

ఇండొనీసియా సమస్య

రిపబ్లికనేతరుల ప్రతిపాదనలు

బటేవియా, జులై 18: ఇండొనీషియాలో డచ్చివారికీ రిపబ్లికనులకు మధ్య ఎర్పడిన ప్రతిష్టంభనమును తొలగించుటకు రిపబ్లికనేతరులు ఇటీవల చేసిన ప్రతిపాదనలను వారు అటు రిపబ్లికనులకూ, ఇటు డచ్చి గవర్నర్ - జనరల్ డా॥ వాన్‌మూక్‌కు తేపు అందజేసెదరు.

ఆసియాకు ప్రత్యేక కమ్యూనిస్టు కేంద్రం

బాంకాక్‌లో 'కామిన్‌ఫార్మ్' స్థాపన సన్నాహాలు?

న్యూయార్కు, జులై 18: సయాంలో ఆసియాఖండపు కామిన్‌ఫారమును (కమ్యూనిస్టు ప్రచారసంస్థ) స్థాపించుటకు శీఘ్రప్రయత్నములు జరుగుచున్నవనీ, రష్యన్ ఇతర యూరోపియన్ కమ్యూనిస్టు లనేపలీడుధ్య సయాంరాజధాని బాంకాక్‌కు వచ్చినారనీ, కమ్యూనిస్టు కార్యకలాపాలు తెలిసిన పరిశీలకులు కొందరు అంటున్నట్లుగా, న్యూఢిల్లీలోని "న్యూయార్కు డైమ్సు" విలేఖరి నేడు వ్రాసినాడు.

"భారత సోషలిస్టులతో సహకరించుటకు భారత కమ్యూనిస్టులు నిరాకరించుచున్నారు. అయినా, భారత యువకులకూ, విద్యావంతులకూ కమ్యూనిజంపై అభిమానంచెడుగుతున్నది. ఇట్టి సందర్భములో ఇండియాలో కమ్యూనిజం వ్యాప్తికి అవకాశలేమి లేదు." అనికూడా అమెరికన్ విలేఖరివ్రాసినాడు.

ఉబ్బసమునకు
జర్మన్ కెమిస్టు డాక్టర్ కే. గోల్డు స్టీన్‌చే తయారుచేయబడిన
"పల్మొడాల్ విత్ ఎఫిడ్రిన్" దివ్యౌషధము.
యూట్రోసెడాన్సు
స్త్రీవ్యాధులకు అమూల్యమైనది. గర్భస్రావముల అరికట్టు 'వైటమిన్ ఇ' ఇందు చేర్చబడినది. ఋతుదోషములహరించి పుష్టికరమగు సంతానమును ప్రసాదించును. అన్ని షాపులలో దొరుకును. రాయలసీమలో జిల్లా ఏజంట్లు కావలెను.
సోల్ ఏజంట్లు: ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్,
సూర్యారావుపేట, బెజవాడ.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కే. ఏ. అండ్ కంపెనీ, 23, నైనియప్ప నాయకవీధి, మద్రాసు.

మోటారుకార్లు కలవారికి సేవయే మాఆశయము

మీరు మొదటి రకపు

డ్రైవరుగా నుండగోరుదురా?

అవును తప్పకుండా. అయితే స్టీరింగ్‌ను గురించిన ఈ ప్రశ్నకు మీరు సమాధానము చెప్పగలరేమో చూడండి. ...

స్టీరింగ్: అగునప్పుడు మీ కారు ప్రతిపాదిక ఒక ప్రక్కకు తిప్పబడినప్పుడు మీ కారు ప్రతిపాదిక ఒక ప్రక్కకు తిప్పబడినదో దానికి ఈ క్రిందిలోపములలో ఏది కారణమనితలంతువు?

A అరిగిపోయిన స్టీరింగ్ బుష్‌లు.
B వేగ భేదమును కిల్లించు గేర్లలోని అవినిముయము.
C అరిగిపోయిన లేక సరిగా అమర్చబడని బ్రేకులు.
D చదులైన స్టీరింగ్ కడ్డీ



అరిగిపోయిన లేక సరిగా అమర్చబడని బ్రేకులు— సరియగు సమాధానము. మొదటి రకపు డ్రైవరు తన బ్రేకులు చక్కగా అమర్చబడి, ఎల్లప్పుడు అత్యుత్తమ స్థితిలోనుండునట్లు జాగ్రత్త వహించును



డ్రైవరునా మీకు ఎంత అనుభవమున్నది. వైద్యుడు గాని యున్నను లక్కగా ఇండియా టయరుల రాంకనకు మంచి పైర్లపై ఆరాకదలకుండునట్లు మీరు తెలిపికొనవలెను.

ఇండియా సూపర్ టైర్లు

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

శ్రీమద్భగవద్గీత (తెలుగు)

(వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు)

చతుర్థ ముద్రణము: వెల రూ. 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ. 0—9—0)

సంస్కృతమూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్యవివేకార్థ వివరణములు గల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఛద్దరు బైండు.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,

7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

కీటక నాశనమునకు నూతన పద్ధతి.

రెంటిని ఉపయోగించుడు



న్యూసిడి

5% డిడిటి స్ప్రే మరియు 10% పౌడరు

వైజ్ ఇన్సెక్టిసైడ్స్ లిమిటెడ్, నెవిల్ హౌస్, నికల్ రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1.

DDT 5% DDT

GM.4.18.

స్టెర్లింగ్ ఒడంబడిక

న్యాయంగా ఉన్నదని లండన్ వర్గాలు

లండన్, జులై 16: ఇండియా, ఎంత ప్రయత్నించినా, ప్రస్తుత పరిస్థితులలో ఇంతకన్న సముఖమైన ఒడంబడిక కుదిరే దికాదని, ఒక ఆర్థిక ప్రముఖుడు అభిప్రాయపడుచున్నాడు. మరీ ఉదారబుద్ధితో న్యాయమైన దానికన్న ఎక్కువగా స్టెర్లింగు విడుదలచేయబడినదని ఇవాళ బ్రిటిష్‌పత్రికలు వ్యాఖ్యానించినవి. ఈ వ్యాఖ్యానం సరియైనదికాదనీ, ఇంకొక దేశంఅయితే ఈ ఋణంమీద కనీసం 4% వడ్డీఅయినా వసూలుచేస్తూ ఉండేదనీ, ఈ ఔదార్యమునకు బ్రిటిష్ ప్రభుత్వం ఇంత మాత్రమైనా ప్రతిఫలం చూపకతప్పదనీ పైపెచ్చిన ఆర్థికవ్యవహార నిపుణుడు అన్నాడు. పూర్వపురోజుల్లో వస్తువులు విక్రయం అవడమే ఒక ఘనంగా ఉండేదనీ ఇప్పుడున్న గిరాకీతగ్గి ఉత్తరోత్తరా మళ్లీ పరిస్థితులు కుదుటబడినప్పుడు, ఇండియాలాంటి విక్రయదారు ఒకటి మనకు ఇంకా వ్యాపారాస్థం మిగిలిఉన్నందుకు నిజంగా సంతోషించవలసిన రోజులు రావచ్చుననీ, ఆయనచెప్పెను.

అసలుమీద వడ్డీరేటు మారదు

లండన్, జులై 15: బ్రిటిష్ ప్రభుత్వ ఖజానాశాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ స్టెర్లింగు ఒడంబడికపై కామన్సుసభలో వ్యాఖ్యానించుచూ, స్టెర్లింగు నిల్వలపై వడ్డీ ఇదివరకు ఏరేటును ఇవ్వబడుచుండెనో ఇకముందుకూడా ఆరేటుకే ఇవ్వబడునని చెప్పెను.

బ్రిటిష్ పౌరులకు తాము ఇచ్చుచున్న పింఛన్లమీద ఆదాయపుపన్నులు విధించకలెనన్న ఆలోచన భారతప్రభుత్వమునకు ఉన్నట్లు తనకు తెలియదనీ, పింఛన్ దార్లకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం సర్వప్రయత్నములూ చేయుననీ ఆయన చెప్పెను.

మాంచెస్టర్ గార్డియన్ వ్యాఖ్య

లండన్, జులై 17: మాంచెస్టర్ గార్డియన్ స్టెర్లింగు నిలువలమీద కుదిరిన ఒడంబడికపై నే డీ సంపాదకీయము వ్రాసెను: "బ్రిటన్ తనకు మార్షల్ పథకంకింద లభించే ఆర్థిక సహాయంలో 6 వ వంతు విలువచేసే ఎగుమతులను ఇండియాకు సంపనంగీకరించినది. ప్రస్తుత పరిస్థితులలో బ్రిటన్ దిగుమతులు తీసుకొనకుండా కేవలం స్వంత ఎగుమతులను ఈ విధంగా ఇంకే దేశమునకు పంపుటకుఉపయోగించుకొని ఉన్నా ఇది చాలా గర్హనీయమే అయిఉండేది. కాని ఇండియాగ్రామయంలో అది ప్రశంసనీయం అవుతుంది. ఎందుచేత నన్నగా, యుద్ధకాలంలో ఇండియా బ్రిటన్ అందిన నిలబడి సరసమైన ధరలకు కావలసిన వస్తు సహాయము చేయడమే గాక, 20 లక్షల మంది సైనికులను యుద్ధరంగమునకు కూడా పంపినది. ఇప్పుడు విడుదలచేసిన స్టెర్లింగు ఇండియా ఆర్థిక పునరుద్ధరణకు చాలా ఉపయోగపడగలదు. ఇండియా ఆర్థికసౌష్ఠవం మీదనే బ్రిటన్‌యొక్కయు, ప్రపంచముయొక్కయు శ్రేయస్సుఆధారపడిఉన్నది. ఇండియన్ సముద్ర ప్రాంతంలో, బ్రిటిష్ వారి నిష్క్రమణానంతరం శాంతిని సంరక్షించే బాధ్యత ఇండియామీద పడినది; ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించవలెనంటే ఇండియా శక్తివంతమై సుస్థిరంగా ఉండవలెను. 1951 వ సంవత్సరంలో పరిస్థితులు కుదుటబడి బ్రిటన్ ఇండియాతో సౌహార్దత పునస్కారం చేసుకొనే అవకాశం ఏర్పడవచ్చును." నిల్వ సామగ్రికి యుద్ధ నిర్మాణములకు బ్రిటన్ పొందిన పరిహారం చాలా సరళంగా ఉన్నదని మాంచెస్టర్ గార్డియన్ అభిప్రాయపడెను. డెయిలీ టెలిగ్రాఫ్, ఫైనాన్షియల్ టైమ్స్, న్యూస్ క్రానికల్ మొదలైన మిగతా పత్రికలన్నీ ఒడంబడిక బ్రిటన్‌కు కన్న ఇండియాకే అధికరంగా ఉన్నదని విమర్శించినవి.

టాటా కంపెనీ డైరెక్టర్ ప్రొఫ విమర్శ

బొంబాయి, జులై 17: టాటా కంపెనీ డైరెక్టరు అయిన ఏ. డి. ప్రొఫ్ గారు స్టెర్లింగు ఒడంబడికపై ఈ విధముగా వ్యాఖ్యానము చేసిరి:—"ఆర్థిక శాఖామంత్రి ఎంత సమర్థుడని అనుకొన్నప్పటికీ, బ్రిటన్ ఎన్ని కష్టాలలో ఉన్నదని గమనించినప్పటికీ, ఒడంబడిక చాలా అసంతృప్తికరంగా ఉన్నదని మేము భావించకతప్పదు. పింఛన్లకింద, నిల్వయున్న సామగ్రికింద చెల్లించిన మొత్తములు న్యాయంగానే ఉన్నవి. కాని విదేశ ద్రవ్యనూరకముగా విడుదల చేసిన స్టెర్లింగు మొత్తం ఏమాత్రము సంతృప్తికరంగా లేదు.

వాణిజ్య శాఖవారు పైపెచ్చు నియంత్రణలో అసహకారంగా వ్యవహరించి ఒకటవ భాగాలలో 8 కోట్ల పౌండ్లు ఖర్చు కాకుండా నిలవ ఉండుటకు కారణం."

వ్యవసాయ కూలీల అభివృద్ధి

1000 గ్రామాలలో విషయ సేకరణము

న్యూఢిల్లీ, జులై 17: వ్యవసాయకూలీల పరిస్థితులను అభివృద్ధి చేయుటకై, దేశము నందలి గ్రామములలో విషయజాలమును సేకరింప ఇండియా ప్రభుత్వమువారు నిశ్చయించిరని తెలియుచున్నది. స్వంత భూములులేని కూలివారి అభివృద్ధికై ఇండియా ప్రభుత్వమువారు నే సికొన్న పథకములో యిది ప్రథమ చర్య. ఈ కూలీలు మొత్తం జనాభాలో 100 కి 17 వంతులని అంచనా. పరిశ్రమలకు, తేయాకు మున్నగు తోటలకు, భవనాదిక నిర్మాణమునకు కావలసిన కూలినాలు ఈ భూములేని కూలివారి నుండియే లభ్యమగుచున్నారు. ప్రభుత్వమువారు దాదాపు వేయి గ్రామములలో విచారణ జరిపెదరు. రాష్ట్రీయ ప్రభుత్వములతో సంప్రదించి 100 గ్రామములను ఎంచుకొందురు. సంస్థానాధిపతులతో సంప్రదించి సంస్థానములలో సుమారు యిట్టి విచారణ జరిపెదరు. ఇందుకై 70 మందిని నియోగించెదరు. ఏ జిల్లామీద మాపములలో నిది పూర్తికావచ్చునని అనుకొనుచున్నారు. గ్రామములలో నివసించువారి స్థితిని సామాన్యముగా కనుగొందురు. వివరమైనవి చారణ కుటుంబములోని ప్రతివ్యక్తి ఆదాయము అతనికి ఎన్నిరోజులు పనియున్నది, ఎన్నిరోజులు పనియుండనిది, కూలిరేటు మున్నగువానికి సంబంధించియుండును. కూలికిసంబంధించిన విషయములు సమగ్రముగా విచారింపబడును: ఇందుకై మూడు భాగములతోకూడిన ఒక ప్రశ్నావళి సిద్ధమైనది. (అ. ప్రె.)

నాటు పొగాకు అక్రమ రవాణా

చీరాల, జులై 10: గతరాత్రి కారం చేడు వైపునుండి పేరాలకు పర్మిట్ లేక రవాణా అగుచున్న 3 బండ్ల నాటుపొగాకును ఈవూరి సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ గారు పట్టుకొని స్వాధీనముచేసుకొనిరి. ఈ సందర్భమున ముగ్గురిని అరెస్టు చేసి బెయిలుమీద విడుదల చేసిరి. పట్టుకొనబడిన పొగాకు 3220 పౌండ్లుకాకం గలదనియు, దానిమీద ప్రభుత్వం రూ. 805/-లు డ్యూటీ రాదగినదనియు తెలియుచున్నది. ఆ ముగ్గురిపై సెంట్రల్ ఎక్సైజు అండు సాల్టు ఆక్టక్రింద కేసు రిజిష్టరు చేసిరి. విచారణ జరుగుచున్నది. (స్వ. వి)

సంబూరు మంగళగిరి స్టేషన్లమధ్య సంఘటన

సంబూరు మంగళగిరి రైలుస్టేషనులమధ్య యీ నెల 11 వ తేదీ వరైలు పట్టాలపై జరిగిన ప్రేలుడు సంఘటనగురించి విచారించేనిమిత్తం సంటూరుజిల్లా కాంగ్రెసు సంఘంవారు పంపిన దరుపూరు వీరయ్య ఉప్పల నాగేశ్వరరావుగార్లు పెదవడ్లపూడి, నూతక్కి పరిసర గ్రామాలలో విచారణచేసి జిల్లా కాంగ్రెసు కమిటికి ఒకనివేదికను అందచేసిరి. పదరు నివేదికలో కమ్యూనిస్టులు ప్రభుత్వంపై జరుపబోవు బ్రహ్మాండమైనదాడులలో ఇదొక భాగముగా జరిపినట్లు తెలిసినదని సూచించిరి. ఈ విషయముపై లోగడ పెదవడ్లపూడి, నూతక్కి గ్రామాల కాంగ్రెసు సంఘాలపక్షమున యిలా జరుపుటకు కమ్యూనిస్టులు ఆ గ్రామాల సర్వేక్షణలను కేంద్రంగాపెట్టుకొని కుట్రలు పన్నుచూ నిజాంనుండి మందుగుండు సామగ్రిచేకూరుస్తున్నారని అనేకసార్లు పోలీసు అధికారులకు రిపోర్టులద్వారాను స్వయంగాను తెలియజేసినప్పటికి యే విధమైన చర్య జరిపియుండలేదనికూడ వారందు తెలిపిరి. ఈ విషయమును ప్రభుత్వమునకు జిల్లా కాంగ్రెసువారు తెలియజేసిరి.

రాష్ట్ర కార్యదర్శి ధన్యవాదాలు

విజయవాడ, జులై 15: "విశాఖపట్నం, తూర్పు గోదావరి కార్మిక నియోజకవర్గంనుంచి చెన్నరాష్ట్ర శాసనసభకు మొన్న 7 వ తేదీన జరిగిన ఉప యెన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి గానుం లచ్చన్నగారికి అఖండ విజయం లభించుటకు పాటుపడ్డ కాంగ్రెస్ సేవకులకు, స్థానిక కాంగ్రెసు కమిటీలకు, ముఖ్యంగా టంగుటూరి ప్రకాశంపంతులు, గుత్తికొండ బలరామకృష్ణయ్యగార్లకు, తదితర కాంగ్రెసు నాయకులకు ధన్యవాదాలర్పిస్తూ, ఈ గెలుపు భారత కార్మికుల ప్రతినిధి జాతీయ ప్రజాస్వామిక కాంగ్రెస్సనని బుజువుచేసినదని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఓలిలెక్కిగారు ఒక ప్రకటన చేసిరి.

తెనాలి తొలగాకు రాజకీయఖైదీకుల నుపోషణ శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ చౌదరిగారి అధ్యక్షతను యీ నెల 25 న తెనాలిలో జరుగును.

ఫ్యారీవారి మిఠాయిలు మీకు — నాకు

ఫ్యారీ వారి మిఠాయిలకు కొరత లేదు...అన్ని మంచి దుకాణములలో దొరకును నేడే కొనండి!

అధిక తీపిగలవి

ఆఫీసు-కిరసిల్ప్ పిప్పరమింట్లు బటర్ స్కాచ్ బాయిల్డ్ స్వీట్లు మొదలగునవి

శ్రేష్ఠమగు మొలకు సంస్థవారితో చేయబడినవి. కమ్మని రుచులు

Parry's ప్యారీస్

ప్యారీస్ కంపెనీ లిమిటెడ్ మద్రాసు.

శ్రేష్ఠమగు మిఠాయిలను తయారు చేయువారు.

LOAN Rs.7,000

LOANS ON PERSONAL SECURITY UP TO RS. 7,000 ARE GIVEN, REPAYABLE BY EASY MONTHLY INSTALMENTS IN EIGHT YEARS. WRITE FOR TERMS. THE GREENWOOD TRADING ASSOCIATION BARODA (B. B. & C. I.) INDIA.

B.B.82.



బిడ్డల సున్నితమైన చర్మమునకు ఎక్కువ రక్షణ కావలయును

వేసవి వేళలో అత్యధికమైన స్వాభావిక చల్లదనాన్ని కాపాడుతూ, వాస్తవికారోగ్యాన్ని నిలబెడుతూ క్యూటికురాసబ్బు (Cuticura Soap) మకములవలె మృదువైన శిశు చర్మానికి రక్షణ యిచ్చును. 554

CUTICURA SOAP MEDICINAL TOILET

క్యూటికురాసబ్బు

CUTICURA SOAP

భారతదేశము స్వతంత్రమైనది.

ఈ సంవత్సరమున ఒక ఫ్రీ ఇండియా పాలిసీ తీసుకొని సంబరము చేయుడు!

ఆత్మీయులు వీడిపోవచ్చును.
మీ గృహమునకు క్రొత్త ప్రమాదము కలుగవచ్చు
మీ కారునకు క్రొత్త ప్రమాదము తగులవచ్చు

అయినను ఫ్రీ ఇండియా జనరల్ పాలిసీ మాత్రము ఎన్నటికీ తప్పిపోదు

జాతీయ సౌభాగ్యమును అతి చౌకఖర్చుతో సంరక్షించుడు.

ఫ్రీ ఇండియా జనరల్ ఇన్సూరెన్సు కం., లి.

హెడ్డాఫీసు: కాన్పూరు.

బ్రాంచీలు: ఇండియా అంతటా సింహళములోనూ పనిచేస్తున్నాయి.

F.I.D.4



మంచి తలనూనెకు దాఖలా

చిగనిగలాడునట్టి వెంట్రుకలను వృద్ధిచేయ గలుగుటయే మంచి తలనూనెకు దాఖలా. స్వస్తిక్ వారి పరిమళ అముదం సరిగా ఇదే పని చేస్తుంది. చిందిరి జుట్టును అందంగా ఆడేటి ముస్తాబు చేసేందుకు ఇది సాయ పడుతుంది. దీని పరిమళం సున్నితమైనది, మనోహరమైనది. మరపు రానిది.

పరిమళ అముదం

స్వస్తిక్ వారి నాణ్యమైన ఇతర వస్తువులలో కొన్ని: కాంతి సబ్బు, స్వస్తిక్ షేవింగ్ బ్లేడ్, బిట్టల సబ్బులు, గోవాలిన్ క్రాంతి వనస్పతి మొదలయినవి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

సేల్సు డిపో, మద్రాసు, 14 జి. స్ట్రీంఎక్స్ స్ట్రీక్, (అలోక్ సర్క్యూట్) మద్రాసు.

సేల్సు డిపో, బెంగుళూరు. ఆర్కాట్ శ్రీనివాసాచారివీధి, బెంగుళూరుసిటీ.

సేల్సు డిపో, కొచ్చిన్. బజారురోడ్డు, మట్టాంచరి, కొచ్చిన్.



3R
సిరా
పౌంటెన్ పెన్
బాటిల్
బిళ్ల
రబ్బరు స్టాంపు
& పౌడరు

PEN MAN INK CO.,
68, Harrison Road, CALCUTTA.

REGISTERED
TRADE MARK
బాధల నొప్పులనుండి
సత్వర విముక్తి
మీ దాన ఎంత దుర్భరమైనా, దీర్ఘకాలంగా వున్నా, కొన్ని చుక్కలు కూడా అయిల్‌సు రుద్దిన కొద్ది నిమిషాలలోనే బాధ మాయమైపోతుంది. తత్ఫలితం అద్భుత సాధనాన్ని వాడిచూడండి!
జూమా ఆయిల్
అమర్‌చంద్ శోభాచంద్
కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టులు,
మద్రాసు 3.

మధుమేహము

ప్రపంచ ఖ్యాతిగాంచిన "బల్బర్సు డయబిటిస్ క్యూర్" ఇప్పుడు ఇండియాలో దొరకును. మధుమేహ వ్యాధికి ఇది నిశ్చయమని నొప్పొప్పు వైద్యశాస్త్రజ్ఞులు అంగీకరించియున్నారు. ఇది మాత్రలలో వర్కౌట్ కూడుకుంటే ఇంటనే ఆపి, వ్యాధి ఎంత కష్టమైనప్పటికీ, శీఘ్రమునకు మంచి బలమొదవును. అమోఘమైన ఈ "బల్బర్సు డయబిటిస్ క్యూర్" తినిన్న వెంటనే ప్రారంభించి, అది మీకు ఎంత హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ఆరోగ్యము, సంతోషము కలుగునో చూడుడు. ఖరీదు సీసా రు. 10/-లు. ఒక పక్షంరోజుల వాడుతారు. పోస్టేజి రు. 0-12-0 లు అధికము. చేతి మందులను అమ్ముజరుగును.

ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

టెండరు నోటీసు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

దొనకొండవద్ద "A" టైపు క్వార్టర్లు (10 యూనిట్లు) కట్టుటకు 1948-వ ఆగస్టు 3-వ తేది మంగళవారం మధ్యాహ్నం 12 గంటలవరకు మద్రాసు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే చీఫ్ ఇంజనీరు వారిచే స్టీలు టెండర్లు తీసుకొనబడును.

సెట్టు 1-కి సదరు పాయలు చెల్లించి దరఖాస్తు చేసినచో, టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి రు 500/-లు నిష్పత్తిన ధరావతు పైకము ముందుగా చెల్లించవలెను.

పని విలువ సుమారు రు. 80,000/-లు.

చీఫ్ ఇంజనీర్.

కోడూరు చీపురండి, సాత్తుపడి బద్దెదు అంట్లు నిమ్మ మొర్కలు అమ్మకమునకు తయారుగా నున్నవి. ధర 1-కి రు. 1-8-0. సి. వి. సుబ్బరాజు, కోడూరుపోస్టు (కడపజిల్లా)

నోటీసు

గుంటూరు సబ్ కోర్టులో

O. S. 115/1944. I. A. 249/1948.

పిటీషనరు: P. C. రాజగోపాలాచారి.

రెస్పాండెంట్లు. 1 పానుగంటి చక్రవర్తుల సీతమ్మ, 5 పిన్నమనేని వెంకటసుబ్బయ్య, 14 పానుగంటి చక్రవర్తుల వీరరాఘవ నరసింహాచార్యులు, 15 మాడభూషి వసంత మైనైనంరు, 16 గార్లపాటి భక్త వెంకటాచారి, 16 చక్రవర్తుల మునీశ్వరి, 17 యిరంగాచారి వరఫు రంగబాబు మైనర్లు అయినందున గార్లపాటి సుబ్రహ్మణ్యం తండ్రి శ్రీనివాసు. నాకిట్ 1, 14, 16, 17 గొలిగుంట, హైదరాబాదు. 5 తెనాలి తాలూకా యల్లబాదు, 15 బినుకొండ.

ఈ నెంబరులో ఫలసాయము నిర్ధారణ చేయమని పిటీషనరు దాఖలు చేసిన పిటీషనులో పైరెస్పాండెంట్ల నోటీసు నిమిత్తము 29-7-1948 తేదీన వాయిదా అయియున్నది. ఆక్షేపణ లున్న తెలుపుకొనవలెను.

పి. రామబ్రహ్మం,
పిటీషనరు తరఫు వకీలు.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే & సదరన్ మహారాష్ట్రా రైల్వేవారి ధర్మవరం రన్నింగ్ షెడ్ వద్ద 1948-వ సంవత్సరము సెప్టెంబరు 1-వ తేది లగాయతు 1951-వ సంవత్సరము మార్చి 31-వ తేదివరకు బొగ్గుపని నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి.

నిర్వహింపవలసిన బొగ్గు మొత్తము ప్రతి యేడాది 8000 టన్నులు అన్‌లోడ్ చేసి, మెసికొని వెళ్లి, సట్టాగా పేర్చుట.

ప్రతి యేడాది 8000 టన్నులు ఇంజను టెండర్లలో లోడ్ చేయుట.

లోగడ అనుభవము అవసరము.

సెట్టు 1-కి రు 3/-లు (వాపసు యివ్వబడును) చెల్లించిన, సంతకలు, డిస్ట్రిక్ట్ ట్రాన్సుపోర్టేషను సూపరింటెండెంటు (పవర్) వారినుండి ఫారములు పొందవచ్చును.

టెండర్లు 1948-వ సంవత్సరము ఆగస్టు 11-వ తేది మధ్యాహ్నము 12 గంటలకు మించకుండా పంపవలెను.

పి. ఎ. ఎఫ్. కోరీ,
చీఫ్ అకౌంటెంట్ సూపరింటెండెంటు.

14-వ జూలై 1948. మదరాసు.

"యుద్ధోన్మాదులను రష్యా ఒక కంట కనిపెట్టే వున్నది"

నాజీ యుద్ధయంత్రాన్ని నాశనం చేసినది సోవియట్ విమానబలమేనని 'ప్రావ్‌డా' ప్రకటన

లండన్, జులై 18: బెర్లిన్ పరిస్థితులను పరిశీలించి అమెరికా యుద్ధవిమానాలు బ్రిటన్‌కువచ్చి బెర్లిన్ రవాణాలను సాగిస్తున్నందుకు కలుగుతున్న భయం కనబడిచిన బెర్లిన్ వాస్తవ్యులకు, జర్మనీలోని సోవియట్ వార్తాసంస్థ "టాస్ రుండ్‌ఫంక్" యుద్ధంలో చివరి మూడు నెలల లోనూ రష్యా ఏడాదికి 40 వేల విమానాలను తయారుచేసినదన్న అంశాన్ని జ్ఞాపకం చేసినది. సోవియట్ యూనియన్‌లో ఈ వేళ 'విమానబలదినం' జరపటానికి బ్రహ్మాండమైన ప్రదర్శనాలను మాస్కోలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్‌డా' సోవియట్ విమానబలాన్ని ప్రశంసిస్తూ భయంకర జర్మన్ యుద్ధయంత్రాన్ని నాశనం చేసినందుకు మెచ్చుకుని ఈ విధంగా హెచ్చరించినది.

"తిరిగి యుద్ధాన్ని రగుల్కొల్పాలని చూసేవారిని సోవియట్ ప్రజలు శ్రద్ధగా కనిపెట్టేస్తున్నారు. మేము మా ఆయుధ బలాన్నిటినీ, మా విమానబలాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాము... కిందటి యుద్ధంలో బ్రిటిష్, అమెరికన్ విమానబలాలకు జర్మన్ విమానబలం చెప్పుకోతగ్గ ప్రతిఘటన నే ఇవ్వలేదు. జర్మన్ విమానబలంలో ప్రధాన భాగమంతా సోవియట్-జర్మన్ యుద్ధంలోనే కేంద్రీకరింపబడినది. దానిని మా వైమానికులు పూర్తిగా నామరూపాలు లేకుండా ధ్వంసం చేశారు."

మాస్కోలో ఈ వేళ వైమానిక విన్యాసాలు, ప్రదర్శనాలు బ్రహ్మాండంగా ఏర్పాటుచేయబడినవి. జెట్ విమానాలు, వైమానిక యుద్ధాలు, పెద్దఎత్తున గాలి గొడుగులతో (పెరాషూట్) సేలకు దిగటం, మొదలయినవన్నీ ఏర్పాటుచేయబడినవి. సోవియట్ విమానశాఖామంత్రి మార్షల్ నికొలాయ్ బుల్గనిన్, ఈ సందర్భంలో ఒక సందేశాన్ని మాస్కో రేడియోలో ఇస్తూ "మన విమానబలాన్ని అభివృద్ధి చేయటంలో పాల్గొంటున్న అందరికీ సంపూర్ణ విజయం కలగాలని కోరుతున్నాను" అన్నాడు.

ఈ 'వైమానిక' దిన సందర్భంలో నిన్న మాస్కోనగర కమ్యూనిస్టు కమిటీ, సోవియట్ విమానదళాధికారులు, తత్సంబంధీకులు మొత్తం 20 వేలమంది సమావేశమయినారు. అందులో మార్షల్ గొవరోవ్, జెరెస్కోవ్, ఎయిర్ మార్షల్ స్కెర్నిన్, ఎడ్మిరల్ యుమాషెవ్ మొదలయినవారుకూడా పాల్గొన్నారని 'టాస్' తెలియజేస్తున్నది. సోవియట్ విమాన బల సర్వసేనాని ఎయిర్ మార్షల్ స్కెర్నిన్ ఈ విధంగా ప్రసంగించాడు:

"1941 జూన్‌నుంచి 1944 ఆగస్టు వరకూ సోవియట్ విమానబలం 50 వేల జర్మన్ విమానాలను నాశనం చేసినది. బెర్లిన్‌కై జరిగిన చివరి యుద్ధం ఒక్కదానిలోనే 8400 సోవియట్ విమానాలు పాల్గొన్నవి. అగ్రశ్రేణిలో నిలబడిన సోవియట్ వైమానికులుమాత్రమే 30 లక్షల దాడులను చేశారు. జర్మన్‌లకువున్న ఆరు విమానదళాలలోనూ అయిదు సోవియట్ సంగంలో ఉపయోగించబడినవి. ఈ అయిదు దళాలనూ మన వైమానికులు ధ్వంసంచేశారు. ఎవ్వరి సహాయమూ లేకుండా సోవియట్ విమాన బలం జర్మన్ల యుద్ధయంత్రాన్ని ధ్వంసం చేసివేసినది. జపాన్ విజయానికి కూడా సోవియట్ విమానబలం కాలతోడ్పడినది."

జర్మన్లకు హెచ్చరిక

అమెరికన్ విమానాలు తిరిగి జర్మనీలో ప్రత్యక్షమైనందుకు కొందరు జర్మన్లు ఆక్షేపించగా వారిని హెచ్చరిస్తూ జర్మనీలోని సోవియట్ వార్తాసంస్థ "టాస్ రుండ్‌ఫంక్" ఈ విధంగా ప్రకటించినది:

"యుద్ధంలో చివరి మూడేళ్లలో సుమారు ఏడాదికి 40 వేల విమానాలను తయారు చేసినది. యుద్ధాన్ని ఇప్పటికీ దులుపుకున్నవారూ, యుద్ధమంటే భయపడుతున్న వైమానికులూ, యీ వేళ మాస్కోలో జరగబోయే వైమానిక ప్రదర్శనాలవైపు తమ దృష్టిని ప్రసరింపటం మంచిది. ఆ ప్రదర్శనలో నేటికీ తమవద్ద నాలుగు విమానాలు ప్రదర్శింపబడటం లేదని వారు జ్ఞాపకం ఉంచుకోవలెను.

కొన్ని జర్మన్ పత్రికలు యుద్ధంలో బ్రిటిష్, అమెరికన్ విమానదళాలు చేసిన దానిని గోనంతలు కొంటంతలుగా ఎగుడుతున్నవి. ప్రస్తుత ఆయుధకర్మాగారం, జీవనోన్నత యంత్రకర్మాగారం మొదలైన ప్రఖ్యాత కర్మాగారాలను పేలిలి, రక్షణ లేని జర్మన్ పట్టణాలనూ, ప్రజలనూ బాంబులు విసరటం వల్ల ఆ రెండు దేశాల విమానబలాలు విజయసాధనకు తోడ్పడినట్లు ఆ పత్రికలు భావిస్తున్నవి. అంతేకాక స్త్రీలపూర, స్త్రీలనూ బాంబులు వేయనందుకు ఆ పత్రికలు సోవియట్ విమానబలాన్ని విమర్శిస్తున్నట్లున్నవి. సోవియట్ విమానబలం ఆపని చేయలేకపోయినదని; ఎక్కడయితే యుద్ధం ముమ్మరంగా సాగుతున్నదో, ఎక్కడయితే ధైర్యసాహసాలు అవసరమో అక్కడే సోవియట్ విమానబలం పనిచేసినది. ప్రపంచదేశాలన్నిటి చేతా వినుతికెక్కిన సాహస కార్యాలను 62 మంది సోవియట్ వైమానికులు చేశారని జర్మన్లు గుర్తుంచుకోవలెను."

మాస్కోలో విమాన బల ప్రదర్శనం

వాతావరణస్థితివల్ల వాయిదా

మాస్కో, జులై 18: మాస్కోలో నేడు జరగవలసిన బ్రహ్మాండమైన విమాన బలప్రదర్శనాలు, పర్వంపలన, బాగా క్రిందగాఉన్న మేఘాలవలన ఆగిపోయి, వచ్చే ఆదివారానికి వాయిదా వేయబడినవి.

స్టాలిన్ కుమారుడు మేజర్ జనరల్ వాసిలీ స్టాలిన్ నాయకత్వాన విమాన "యుద్ధాలు", గుంపులు గుంపులుగా పేరాచూట్ అవరోహణములు ప్రదర్శింపబడునట. లెనిన్‌గ్రాడ్ ప్రదర్శనాలు మామూలుగానే జరిగిపోయినవి.

ఈ ప్రదర్శనాల సందర్భంలో రష్యన్ పత్రిక "ప్రావ్‌డా" సంపాదకీయం వ్రాయుచు, "మరో యుద్ధాన్ని ప్రోత్సహించే కుట్రదారులపైన రష్యా ఒక కన్ను వేసియే ఉన్నది. అందుకే తన సాయుధ బలములన్నిటినీ సమీకరించుకొనుచున్నది. రష్యన్ విమాన నిర్మాణ కౌశలమునకు, యుద్ధ వైపుణ్యమునకు ప్రపంచంలో ఎక్కడా సాటిలేదు." అని ప్రకటించినది.

హిందూ వర్తకుల హర్తాళ్

ముస్లింలు చేసిన గోవధ ఫలితం

హైదరాబాదు, జూలై 18: బీగం బజారులో నూనెవ్యాపారం చేసుకొంటున్న ఒక హిందూస్త్రీకి చెందిన ఒక ఆవు నిన్న సాయంత్రం శీఘ్రనా ప్రాంతములో తిరుగుతుండగా, ఎవరో దానిని బల్లెంతో దెబ్బచోట్ల పొడిచి చంపివేసిరి.

ఈ దారుణచర్యకు నిరసనగా బీగం బజారు, శీఘ్రనాలలోని హిందూ వర్తకులు సుకాణాదారులు నేడు హర్తాళ్ జరిపినారు.

గోవధ జరిగిన వెంటనే పోలీసు లక్కడకువచ్చి పంచాయతి జరిపిరి. చుట్టుప్రక్కల హిందూప్రజలంతా ఈ సంఘటనకు చాల కోపంగావున్నారు. నేరస్థుడిని తప్పక పట్టుకుంటానని పోలీసులు హామీఇచ్చిన అనంతరం, నేరస్థుడు పట్టబడేవరకూ సమ్మెచేయుటకు నిశ్చయించిన వర్తకులు ఒకరోజుమాత్రమే దుకాణములు మూసివేయుటకు నిశ్చయించిరి.

రజాకార్ల దాడులు

హైద్రాబాదు-మధ్య పరగణాల సరిహద్దున సాయుధ రజాకార్లు హిందువులపై దాళ్ళుజరిపినట్లు ఇటీవల నుళ్ళీ వార్తలు వచ్చినవి.

ఏదో స్వంతపనిమీద హైద్రాబాదు సంస్థానంలోకి వెళ్ళి తిరిగివచ్చుచున్న 6 గురు చాందా హిందువులపై సాయుధ రజాకార్లు తుపాకికాల్పులు జరిపిరి. వీరు చాందా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు.

కొంతమంది కాందిశీకులు సంస్థానంలో తమ గృహములనుండి ధాన్యం తెచ్చుకొనుటకు వెళ్లగా రజాకార్లు వారికై దాడి జరిపిరి. ఇద్దరు గాయపడినట్లు తెలియుచున్నది.

హైద్రాబాదునుండి కాందిశీకులై వచ్చుచున్న హిందూ సమూహములపై కరీంనగర్ వద్ద రజాకార్లు దాడిజరిపిరి. ఎంతమంది మరణించినదీ వివరము ఇంకా తెలియలేదు. ఘోల్కొండ జిల్లా వాస్తవ్యులకిద్దరికి రాజాకార్లచేతులలో తీవ్రముగా గాయములు తగిలినవి.

పాలస్తీనాలో 3 షరతులపై యుద్ధ విరమణకు అరబ్ రాజ్యాల సమ్మతి

అగ్రరాజ్యాలమాట కాదనలేక అంగీకరిస్తున్నట్లు సమితి కార్యదర్శికి అరబ్‌లీగ్ లేఖ

లేక్‌సక్సెస్, జులై 19: పాలస్తీనాలో యుద్ధాన్ని విరమించవలసినదని భక్యరాజ్య సమితి పంపిన ఆదేశాన్ని, కొన్ని షరతులపై అంగీకరిస్తూ అరబ్‌లీగ్ నిన్న రాత్రి సమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీకి అధికారరీత్యా తమ సమ్మతిని అందచేసినది.

తమ దేశాలలో పత్రికలు, ప్రజలు యుద్ధవిరమణకు పూర్తి వ్యతిరేకతనేమాపుతున్నప్పటికీ అగ్రరాజ్యాల కోరికను తోసిరాజనలేక దానికి అంగీకరించామని కైరోలోని అరబ్ వర్గాలు తెలియజేసినవి. యుద్ధవిరమణకు అనుబంధములు ఈకింది మూడు షరతులను పెట్టాగని ఆ వర్గాలు తెలియజేస్తున్నవి. (1) యుద్ధవిరమణ కాలంలో పాలస్తీనాకు యూదులు కలగజేకుండా ని స్థంభనపరచవలెను. (2) యుద్ధం వలన అన్యదేశాలకు తలదాచుకుంటున్న 3 లక్షల పాలస్తీనా అరబ్ కాందిశీకులను తిరిగి స్వస్థలాలకు పంపవలెను. (3) యుద్ధవిరమణకు ఒక గడువు పేదిని నిర్ణయించవలెను. (సమితి ఉత్తరవులలో కాలనిర్ణయం చేయబడలేదు.)

ఈ యుద్ధవిరమణ కుఅంగీకరించుటంలో తాము ప్రత్యేక యూదుప్రభుత్వపు ఏర్పాటును గుర్తించినట్లు కాదనీ, పైగా అరబ్ వర్గాలు స్పష్టపరిచారు. నిన్నరాత్రి (అరబ్ అంగీకారానికి ముందు) లేక్‌సక్సెసు నుండి బోర్న్ దీవికి వచ్చిన వారిలో సమితిలో ఆసీన ముఖ్యవ్యక్తి బెర్నాడోట్, "అరబ్బులు యుద్ధవిరమణ సూచనకు అంగీకరించకపోతే వారిపై జంతువులను విధించక తప్పదు." అని హెచ్చరించాడు.

యుద్ధపరిస్థితి

లోండన్, జూలై 19: ఈ వేళ పాలస్తీనా యుద్ధం విరమించబడినది. యూదులు యుద్ధవిరమణకు సుముఖత వారం నాడే అంగీకరించి; ఎదిరిపక్షం దాడి చేసినప్పుడే ప్రతిక్రియ చేయవలసినదని తమ వైన్యాలకు ఆజ్ఞాపించినారు. ఇటువంటి ఉత్తరువులనే నిన్నరాత్రి అరబ్ సైన్యాలకు కూడా ఇవ్వటమయినది. కాని ఉభయపక్షాలు, సమితి ఇచ్చిన ఆదివారం గడువు లోపల సాధ్యమైనన్ని విజయాలు సంపాదించుకుంటామని ప్రయత్నించినవి.

ఏసుక్రీస్తు నివాస స్థలం నాజరెత్‌నే కాక దానికి ఈశాన్యంగా 20 మైళ్ళవరకు ఇజ్రాయెల్ సైన్యాలు ముందుకు నడిచి, లుబియా మొదలైన 4 గ్రామాలను పట్టుకొని హైఫా-మైదీరియన్ రోడ్డును చాలా వరకు తెరిచారని హైఫానుండి నెలువడిన యూదు ప్రకటన తెలియజేస్తున్నది. అదే కాక హైఫానుండి తీరం వెంబడే టెల్ ఎవీవ్‌కు పోయే రోడ్డును పూర్తిగా యూదులు నిష్కంటకం చేశారు. యూదు విమానాలు నిరాటంకగా రాజధాని టెల్ అవీవ్‌నూ, ఈజిప్టు సైన్యాల అగ్రస్థానం మజ్దల్‌నూ, బాంబు చేసినవి. ఇజ్రాయెల్ వారికాదళాలు టెబనాన్ తీరంలో ఉన్న అరబ్ సప్లయి స్థావరం 'సైర్'పై దాడి చేసి అరబ్ శకటాలకు, స్థావరాలకు నష్టం కలగించినవి. యూదుసైన్యాలు దక్షిణాన ఈజిప్టు రాష్ట్రాలను నిలజెట్టి, మధ్యరంగంలో లాట్రూన్ (జెరూసలెం - టెల్ ఎవీవ్ మార్గంలో) నుండి రమ్లాకు వెళ్లేరోడ్డులో ఫురోగమించినవి.

ఈజిప్టుసైన్యాలు దక్షిణాన అస్డుడ్ పట్టణాన్ని పట్టుకున్నవనీ, ఉత్తర రంగంలో పరిగణించైన్యాలు యూదులను పర్వత స్థావరాలనుండి తరిమివేసినవనీ, ఒక యూదువిమానం కూల్చబడినదనీ, జోర్డన్ నదిమీద జిసిర్ టెనాల్ యాకూబ్ అనే పట్టణంపై దాడిచేసిన యూదులు తరిమివేయబడినదనీ, అరబ్ ప్రకటనలు తెలియజేస్తున్నవి.

ఇంతమీద మొదటిసారి యుద్ధవిరమణ జరిగినప్పటికంటే, రెండవసారి యుద్ధవిరమణ జరిగినప్పుడు సైనిక దృష్ట్యా యూదుల పరిస్థితి చాలా మెరుగుగా ఉన్నదని టెల్ ఎవీవ్‌లోని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

తెనాలితాలూకా కాంగ్రెసు కార్యకర్తసమావేశం యీ నెల 21 న తెనాలిలో జరుగును.

మద్రాస్ రేడియో

బుధవారం, జూలై 21.

మదరాసు 2:

7-0 గ. స్వాగతం. 7-10 తె. వార్తలు 7-20 గ. కార్డులు. 7-30 గ. టి. జి లింగప్ప, వీణ. 8-0 గ. ఇ. వార్తలు. 8-30 గ. అరంతలక్ష్మి నాగరాజను పాట. 1-30 గ. ఇ. వార్తలు. 1-40 గ. శ్రీలు కార్డులు. 2-5 గ. తె. వా. 2-15 గ. హైస్కూళ్లకు తెలుగులో 4-0 గ. స్త్రీలు ఇంగ్లీషులో 5-30 గ. ప్రవీణాల రావు పాట. 6-0 గ. ఇ. వా. 6-30 గ. గ్రామస్తులకు కృష్ణలీలా తరంగిణి. స్వతంత్రభారత విద్యాప్రణాళిక. గా. పాలిపర్వోత్తమరావుగారి ప్రసంగం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 సబ్బి విసు మాలతీదేవి పాట. 7-45 అరవ నాటకం. 8-0 లోపోనూరు తెలుగుపేరా. 8-30 ఎం. ఎస్. శివరాజయ్యగారు పాట. 9-15 విద్యాసంస్కారం. సి. డి. ఎస్. చెట్టిగారి ప్రసం Xo. 9-40 వీణ. కోటు వాయిద్యం. ఇతర వేళలందు కార్డులు.

నెల్లూరు 'జమీందారైతు' పత్రిక సంపాదకుడు, శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు 10 రోజులనుండి అస్వస్థతగా నున్నందున నిన్న మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో చికిత్సకొరకు చేర్చబడిరి.

ఆంధ్రరాష్ట్ర రాజకీయ సేవాసంఘ కార్యవర్గ సమావేశం యీ నెల 25 న తాడేపల్లి గూడెంతాలూకా పెంటపాడు గ్రామంలో జరుగును.

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే & సదరన్ మహారాష్ట్రా రైల్వేవారి ధర్మవరం రన్నింగ్ షెడ్ వద్ద 1948-వ సంవత్సరము సెప్టెంబరు 1-వ తేది లగాయతు 1951-వ సంవత్సరము మార్చి 31-వ తేదివరకు బొగ్గుపని నిర్వహించుటకు టెండర్లు కోరబడుచున్నవి.

నిర్వహింపవలసిన బొగ్గు మొత్తము ప్రతి యేడాది 8000 టన్నులు అన్‌లోడ్ చేసి, మెసికొని వెళ్లి, సట్టాగా పేర్చుట.

ప్రతి యేడాది 8000 టన్నులు ఇంజను టెండర్లలో లోడ్ చేయుట.

లోగడ అనుభవము అవసరము.

సెట్టు 1-కి రు 3/-లు (వాపసు యివ్వబడును) చెల్లించిన, సంతకలు, డిస్ట్రిక్ట్ ట్రాన్సుపోర్టేషను సూపరింటెండెంటు (పవర్) వారినుండి ఫారములు పొందవచ్చును.

టెండర్లు 1948-వ సంవత్సరము ఆగస్టు 11-వ తేది మధ్యాహ్నము 12 గంటలకు మించకుండా పంపవలెను.

పి. ఎ. ఎఫ్. కోరీ,
చీఫ్ అకౌంటెంట్ సూపరింటెండెంటు.

14-వ జూలై 1948. మదరాసు.

తక్షణం కావలెను

గవర్నమెంటు హైస్కూలు పనిచేస్తున్నంలో పనిచేయుటకు (1) వై. యు. సి. ఎ. హైయ్యరుగ్రేడు సర్టిఫికెటు పొందిన ఫిజికల్ ఇన్‌స్ట్రక్టరు. (2) గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలో హైయ్యరుగ్రేడు సర్టిఫికెటు పొందిన డ్రైంగు ఇన్‌స్ట్రక్టరు కావలెను. దరఖాస్తులు హెడ్ పిజికల్ డైరెక్టరు కరస్పాండెంటు, గవర్నమెంటు హైస్కూలు, పనిచేస్తున్నంలో" అని తి 30-7-48 తేదీలోపల పంపవలెను.

అమ్మకము

150 వర్కింగు ప్రెషరు గల 12 H. P. మార్షల్ కంపెనీ పోర్టబుల్ బాయిలరు స్టీం ఇంజనుతో సహా పూర్తిగా మంచిస్థితిలోను ఆర్డరులో ఉపయోగపనిచేయుచున్నది అమ్మకమునకు కలదు. వివరములకు:

కొండపల్లి బ్రహ్మానందరెడ్డి,
శ్రీ రామకృష్ణా రైస్ & గ్రౌండునట్ ఆయిల్ మిల్, గుడివాడ, కృష్ణాజిల్లా.

కావలెను

మద్రాసు మిలిషియా యూనిట్సులో చేరుటకు 18-40 సంల మధ్యవయసుగల ఎక్సు సర్వీసుమెన్, ఎక్సు ఐ. ఎన్. ఎ. ఉద్యోగులు సహా కావలెను.

మిగత వివరములకు దిగువ అడ్రెసులకు దరఖాస్తుచేయుడు:

(1) రిక్రూటింగు ఆఫీసరు, కాన్సుస్టేబుల్, రెసిడెన్సిలోడ్, బెంగుళూరు.
(2) అసిస్టెంట్ రిక్రూటింగు ఆఫీసరు. ఓల్డు సి. ఎం. హౌస్. బిల్డింగ్సు, కోయంబత్తూరు.
(3) అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసరు, ఫ్లడు పేటైన్సు, మద్రాసు.
(4) అసిస్టెంట్ రిక్రూటింగ్ ఆఫీసరు, క్లైవు లైన్సు, తిరుచినాపల్లి.

టెండరు నోటీసు

తెనాలి మ్యునిసిపాలిటి

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 1948-49 సంవత్సరమునకు మ్యునిసిపల్ ఆయుర్వేద మెయిన్ డిస్పెన్సరికి కావలసిన మూలికలు వగైరా (raw drugs etc.) సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 6-8-48 తేది సాయంత్రము 3 గంటల వరకు కమీషనరుగారిచే తీసికొనబడును. టెండరు డిపాజిట్టు రు 25/-లు. మిగతా వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) మహమ్మద్ బషీర్ అహమ్మద్
13-7-48. కమీషనరు. తెనాలి

ఒరిజినల్ వసంతా డైమండ్సు
క్రొత్తధరలజాబితా.

క్యారటుకు పైజు 100 స్టోన్సుకు పైజు		స్పెషల్ క్వాలిటీ	మొదటి క్వాలిటీ	వి. వి. వి. క్వాలిటీ
పైజులు	2½ స్టోన్సు 100	రు. 60 0 0	రు. 55 0 0	రు. 50 0 0
..	3—4 ..	.. 55 0 0	.. 45 0 0	.. 40 0 0
..	5—6 ..	.. 50 0 0	.. 40 0 0	.. 35 0 0
..	7—8 ..	.. 45 0 0	.. 35 0 0	.. 30 0 0
..	9—10 ..	.. 40 0 0	.. 30 0 0	.. 25 0 0
..	11-20 ..	.. 35 0 0	.. 25 0 0	.. 20 0 0
..	21 to స్టార్ ..	.. 30 0 0	.. 20 0 0	.. 17 0 0
పెద్దపైజు	½ to 2 ct. ct. 1	.. 2 0 0	.. 1 12 0	.. 1 8 0

వి. వి. వి. ఆర్డర్లు వెంటనే గమనింపబడును. ప్రతి 100 స్టోన్సుకు రు. 2/-లు కమీషన్ ఇవ్వబడును.

కనిపెట్టినవారు:-టి. ఎస్. చిన్నయ్యపిళ్ళ & కో., బిగ్ బజార్ వీధి, చిరుచునాపల్లి

గంటల పంచాంగం

సర్వధారి సం॥ఆషాఢము॥ చతుర్దశి
1948 సం॥జూలై 20 మంగళవారం
మం॥నక్షత్రం॥ ఉ॥6-20వరకు పు॥3-21వర్జ్యం రా॥12-7 ల 1-58 వ.
శు॥ పూర్ణిమ జూలై 21 బుధవారం
బు॥ పూర్ణిమ ప॥7-59ఉ॥ పా॥5-41వర్జ్యం రా॥11-8 ల 11-55 వ.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ ఆషాఢ శు॥ చతుర్దశి
మంగళవారం

అమెరికా-భారత దేశ వ్యాపార సంబంధాలు

యూరపు పునరుద్ధరణకని అమెరికా ప్రభుత్వము అమలు జరుపుచున్న మార్షల్ పథకమునలన యూరపు ఖండము, తూర్పు, పశ్చిమ యూరపులుగ రెండుఖండములైనది. యూరపునందు రష్యా ప్రాబల్య విస్తరణమును అరికట్టుటే మార్షల్ పథక ప్రధాన ఉద్దేశ్యమైనందున, ఈ ఆర్థిక పునరుద్ధరణ పథకమును అమలు జరుపుటవలన సంప్రాప్తము కాగల రాజకీయ, సైనిక ఫలితములు అమెరికా ప్రభుత్వము నంతగ బాధించినట్లు కన్పించుట లేదు. అదే ప్రకారముగ, అదే పద్ధతులమీద ఆసియా పునరుద్ధరణకు ఒకపథకమును తయారు చేయుట వాంఛనీయము, అవసరము అని భారతదేశము నందలి అమెరికా రాయబారి డాక్టర్ గ్రాడీ సూచించియుండెను. ఆరంభములో ఆ సూచన అత్యంత సద్భావముతో, సహృదయముతో చేసినట్లు కన్పించినను గత మాసం ఉదకమండలమునందు జరిగిన ఆసియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారముల సంఘ సభయందు అమెరికా రాయబారవర్గ నాయకుడుగ డాక్టర్ గ్రాడీ చేసిన ప్రసంగము వలన తొలి సూచన అంతరార్థము బట్టబయలైనది. బ్రిటిష్‌వారి రాజకీయాధికారము అంతరించుటతో స్వతంత్రమైన ఆసియా రాజ్యములన్నింటిపై తమ ఆర్థిక ఆధిపత్యమును నెలకొల్పుకొని, ప్రతి దేశమును ఫిలిప్పీన్సులోవలె తమ పరిశ్రమల కవసరమైన ముడిపదార్థములనుసంపాదించుకొనుటకు,తమ దేశమందు తయారగు పారిశ్రామిక వస్తువులకు లాభకరమైన విక్రయశాలలను సంపాదించుకొనుటకు అవసరమైన అధికారమును, సదుపాయములను ఏర్పాటు చేసుకొనుటకు అమెరికా వాణిజ్యవర్గములు ప్రయత్నించుచున్నవి. గతమాసము డాక్టర్ గ్రాడీ ప్రసంగము, మొన్నటిదినము ప్రకటితమైన అమెరికా విదేశవ్యాపార సంఘము నివేదిక ఈ విషయమునే స్పష్టముచేయుచున్నవి.

ప్రస్తుతము ప్రపంచమునందలి వివిధదేశములకు అవసరమైన అన్నివస్తువులను తయారుచేయగల దేశము అమెరికా మాత్రమే. ప్రథమ ప్రపంచ సంగ్రామమున "ఆహారధామము"ను స్వీయార్థిక రాజకీయ ప్రయోజనముల సాధించుటకు ఉపయోగించుకొని నట్లు, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతర పరిస్థితులను, తమ అభీష్ట, వ్యాపారప్రయోజనముల సాధ్యమునకు వినియోగింపఅమెరికా ధనిక, పారిశ్రామిక వర్గములు యత్నించుచున్నవి. గతమాసము డాక్టర్ గ్రాడీ ప్రసంగము, మొన్నటిదినము ప్రకటితమైన అమెరికా విదేశవ్యాపార సంఘము నివేదిక ఈ విషయమునే స్పష్టముచేయుచున్నవి.

యూరపు పునరుద్ధరణ పథకమునసరించి, యూరపు, ఆసియా దేశముల వ్యాపార లావాదేవీలకు అవకాశము లేకుండ అమెరికా ప్రభుత్వము అనేక ప్రతిబంధకములను కల్పించినది. ఈ విషయము ఇటీవల బ్రిటన్, భారతదేశములకు జరిగిన స్టెర్లింగ్ విడుదల ఒప్పందము సందర్భమున స్పష్టమైనది. ఈ విధముగ యూరపు రాజ్యములకును, ఆసియా దేశములకును గల వ్యాపారమునుతగ్గించి తమవ్యాపారమును వృద్ధిచేసుకొనుటకు ప్రత్యక్షముగను, ప్రచ్ఛన్నముగను ప్రయత్నములు చేయుచున్నవి.

భారత ప్రభుత్వము అమెరికా విధానమువలన ఏర్పడు ప్రమాదములను గుర్తింపక పోలేదు. ఈ విషయమును భారత ప్రధానామాత్యుడు పండిట్ నెహ్రూ, ఉదకమండలం సభను ప్రారంభించుచు స్పష్టము చేసియుండెను. భారతదేశము విదేశీ పెట్టుబడిని గాని, సాంకేతిక ప్రవీణుల సహాయమునుగాని నిరాకరింపదనియు, కాని, అవి దేశ పారిశ్రామికాభివృద్ధికి, జాతీయ పెట్టుబడికి నష్టదాయకంగా ఉండరాదు లోపల సహింపమని వారు స్పష్టము చేసియుండిరి. ఈ హెచ్చరికను, అమెరికా విదేశ వ్యాపార సంఘము గమనించినట్లు లేదు. పిరి నివేదిక యందలి దశాంశ ప్రణాళిక కేవలము భారత, పాకిస్థాన్ దేశములతో అమెరికా వ్యాపారాభివృద్ధికి మాత్రమే సంబంధించినదిగ లేదు. భారతదేశమునందలి పన్ను విధానము ఏ విధముగ నుండవలెను? ఎగుమతి, దిగుమతులపై భారత ప్రభుత్వమే విధముగ సుంకములను విధింపవలెను? భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏ రూపమును పొందవలెను? భారత-పాకిస్థాన్ సంబంధములు ఎట్లుండవలెను? ఇత్యాది విషయములపై ఈ సంఘము అయాచిత సలహాలను, సూచనలను, అప్రస్తుత హెచ్చరికలను చేయుచున్నది. భారతదేశమునకు కావలసినది పెట్టుబడి కాదు. సలక యంత్ర సామగ్రి. అట్టి సామగ్రిని సప్లయిచేయుటకు అమెరికా హిరణ్యాక్షునరమల కోరుచుండుట వలన భారతదేశము హెచ్చుగా బ్రిటన్ తదితర స్టెర్లింగు ప్రాంతముల దేశములతో సర్దాట్లుచేసుకొనవలసి వచ్చెను. జపానుశాంతి ఒడంబడిక కునరనందున, ఇప్పటికి అమెరికా అదుపునందే యుండినందున భారతదేశము ఆ దేశము నుండి పొందకలిగినంతగ సహాయమునుపొందలేకున్నది. ఇటీవలనే చెకస్లవేకియా రాయబారవర్గ మొకటిభారతదేశమువచ్చివెళ్లెను. భారతదేశ ఆర్థికమంత్రి షణ్ముగం చెట్టిగారు చెకస్లవేకియాపెల్లి కీలక యంత్రముల సప్లయి, మున్నగు విషయములను చర్చించివచ్చిరి. ఈ విధముగ భారతదేశము అమెరికా సహాయముకొరకే వేచియుండి, అమెరికా షరతులపై ఆ సహాయమును పొందునని అమెరికను వ్యాపారస్థులు, పారిశ్రామికులు అభిప్రాయపడుచుండినవారు వాస్తవిక పరిస్థితులను గ్రహింపలేదనియే చెప్పవలెను. అమెరికా సహాయము భారతదేశమునకు ఎంత అవసరమో భారతదేశమునకు సహాయము చేయుట కూడ అమెరికాకు అంత అవసరమే. అంతేగాక జెనీవా ఒడంబడికవెనుకపడి ఉన్న దేశములు తమ సుంకముల విధానమును నిర్ణయించుకొనుటకు స్వాతంత్ర్య మిచ్చినది. అమెరికా వ్యాపారులు, పారిశ్రామికులు ఈ విషయములను గమనించి, ప్రవర్తించిన విదేశ వ్యాపార సంఘము సూచించిన, అమెరికను సెనేటర్ సెల్లర్ ప్రతిపాదించిన అమెరికా, భారతదేశ ఒడంబడికే సాధ్యము. అమెరికా ప్రభుత్వము, అమెరికా వ్యాపారవర్గములు, పారిశ్రామికులు ఈ విషయమును గుర్తింపవలసియున్నది.

ఇండియా పిర్యాదు: దక్షిణాఫ్రికా వౌనం

ఆగస్టు 6 న పార్లమెంటు ప్రతికూల శాసనాలను రద్దు చేస్తుందా?

ప్రిటోరియా, జులై 17: దక్షిణాఫ్రికా ప్రభుత్వము భారతీయులు యెడ ద్వేషపైఖరిని అవలంబించు చున్నదని నిరసించుచు ఇండియా చేసిన ప్రకటనకు దక్షిణాఫ్రికా ప్రభుత్వ మింతవరకు ఏమీ సమాధానము నివ్వలేదు. కాని, వచ్చే వారం పార్లమెంటుసమావేశమైనప్పుడు భారతీయ సమస్యను చర్చించెదరని తెలియుచున్నది.

జాతి విద్వేష శాసనమును, భారతీయ ప్రాతినిధ్యపు శాసనము గూర్చి చర్చించెదరనీ, ఆగస్టు 6 వ తేదీన పార్లమెంటు సమావేశమైనప్పుడు ఈ రెండు శాసనములను వారు రద్దు చేసివేసెదరనీ ఒక దక్షిణాఫ్రికన్ పత్రికా విశేషజ్ఞుడు వ్రాయుచున్నాడు.

ప్రాతినిధ్యపు శాసనం వలన భారతీయులకు కూడా పార్లమెంటులో ప్రాతినిధ్య ముండవలెను; కాని ఇంతవరకూ ఈ శాసనం అమలులోకి రాలేదు.

భారతీయ కాంగ్రెస్ అత్యవసర సభ

కలకత్తా, జులై 19: దక్షిణాఫ్రికాలోని భారతీయుల సెగుర్కొను చున్న అత్యవసర సమస్యలను చర్చించే నిమిత్తం దక్షిణాఫ్రికన్ భారతీయ కాంగ్రెస్ కార్యవర్గం సెప్టెంబరు 18 వ తేదీన జర్మన్‌లో కాంగ్రెసు సమావేశం జరుగుటకు నిశ్చయించినది.

పశ్చిమరాజ్య సమితికి భారత ప్రభుత్వము చేసిన "అత్యవసర ఫిర్యాదు"ను పురస్కరించుకుని, ఇంత త్వరగా సమావేశమగుటకు కాంగ్రెస్ నిశ్చయించినది.

ప్రజాపరిషత్తు ఎన్నిక

ప్రజాపరిషత్తు ఎన్నిక సమీపించుచున్నందున అభ్యర్థులు 8 నుండి కాంగ్రెసు పార్టీవారు నల్గురు తప్ప, తక్కినవారంతా విరమించుకున్నారు. అది సకాలంలో జరుగకపోయినచో ఎన్నిక జరుగకతప్పనది అయినది. కాలపరిమితి పొడిగించేదు వైకాలమున్నవి.

విద్యావ్యాప్తికి ప్రభుత్వ కార్యక్రమాలు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

చెన్నపట్నం, జులై 19: విద్యావ్యాప్తికి ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలనుగురించి మద్రాసు అసెంబ్లీలో నేడు ప్రశ్నలకు సమాధాన మిచ్చుచూ విద్యాశాఖామంత్రిగారు 10 సంవత్సరములలో నిరక్షరాస్యతను నిర్మూలించుటకు ప్రభుత్వం యత్నించుచున్నదని తెలిపిరి.

శ్రీ నాగప్పగారి ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ దేశంలో నిరక్షరాస్యతా నిర్మూలనకుగాను ప్రభుత్వం వయోజన విద్య, నిర్బంధ ప్రాథమిక విద్యావిధానములను తలపెట్టినదని తెలిపిరి. శ్రీ కాశీశ్వరావుగారికి సమాధాన మిచ్చుచూ, కాలేజి విద్యార్థులకు ఒకసంవత్సరం నిర్బంధంగా గ్రామీణ విద్యాబోధన కార్యక్రమం యేర్పాటుచేయు విషయమై ప్రభుత్వం యోచించుచున్నదనీ, గత సంవత్సరము ప్రయోగపూర్వకంగా కొందరు విద్యార్థులను వయోజన విద్యాబోధనలో నియోగించినారని వారి నివేదికకొరకు ప్రభుత్వం నిరీక్షించుచున్నదనీ మంత్రిగారు తెలిపిరి.

ఇదివరలో ఆంధ్రేతర ప్రభుత్వం అమలుజరిపిన నిర్బంధ ప్రాథమిక విద్యాకార్యక్రమం నిలిపివేయబడిన మాట నిజమేనని, అయితే ఇప్పుడు కొన్ని ప్రాంతాలలో నిర్బంధప్రాథమిక విద్యావిధానం కొత్త కార్యక్రమం అమలు జరుపబడుచున్నదనీ మంత్రిగారు నాగప్పగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

సూపర్ బాస్: ప్రభుత్వం వయోజన విద్యావ్యాప్తి కార్యక్రమం అమలు జరిపేముందు, దేశంలో ఎంతమంది వయోజనులకు విద్యాబోధన అవసరమున్నదో, వారిలో విద్యావ్యాప్తికి ఎంతమంది అధ్యాపకులు అవసరమో మొదలైనవి తెలుసుకున్నారా?—లేదు. వయోజన విద్యావ్యాప్తి కార్యక్రమానికి ఇది ఉపక్రమణ మాత్రమే. భారత ప్రభుత్వం వయోజన విద్యావ్యాప్తికి ఒక పెద్ద కార్యక్రమం తలపెట్టనున్నది.

నరేశచెట్టి: మీ కార్యక్రమాల ప్రకారం ఎంతకాలంలో దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించగలరని తలచుచున్నారు?—అది చెప్పుట కష్టము. కాలపరిమాణం దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని రచించలేదు. కాని బాదాపు 10 సంవత్సరాల్లో జరుగునని ఆశించుచున్నాము.

మజీద్: కొన్ని ప్రాంతాలలో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టుటకంటె, అన్ని ప్రాంతాలలోనూ విద్య కోరువారందరికి చాలిన సదుపాయాలు చేయుదురా?—అది కూడా చేయుచున్నాము.

అన్వర్: ప్రభుత్వం ఎంచిన పద్ధతి ప్రకారం 24 వ వంతు బాలబాలికలకు కూడా విద్య లభించదు కదా, పది సంవత్సరాల్లో నిరక్షరాస్యతను పట్టి నిర్మూలించగలరు?—అందుకే ప్రయత్నించుచున్నాము. అయితే దీనికి ప్రజలు, శాసనసభ్యుల సహకారముండవలెను.

బి. యస్. మూర్తి: ఈ కార్యక్రమాలలో విద్యావేత్తలు నిపుణుల సహకారం తీసుకోరాదా?—అట్లే తీసుకొనుచున్నాము. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారిని వయోజన విద్యావ్యాప్తి కార్యక్రమానికి కార్యకర్తలుగా నియమించినాము.

శ్రీ దేవుమల్లి రామస్వామి: ఇంతమంది విద్యాబోధకు ఉపాధ్యాయులనెటు ఆకర్షించగలరు?— ఉపాధ్యాయులకు వయోజన విద్యాబోధలో ప్రత్యేకంగా శిక్షణ నిచ్చుచున్నాము. నెలకు కొందరికి రు 8 చొ॥ కొందరికి రు 4 చొ॥ వేతనములు నేర్పాటుచేసినాము.

శ్రీనివాస్: పేదజిల్లాలలో విద్యావ్యాప్తి నిమిత్తం ఎట్టి ధనసహాయం చేయదలచినారు? ఈ విషయమై ఒక సబ్‌కమిటి నియమింపబడింది.

శ్రీ కె. వరదాచారి: నగర ఫిర్కాలో వయోజన విద్యాలయాలు మూసివేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసినమాట నిజమేనా? నిజము. కాని కొత్త కార్యక్రమం ప్రకారం తిరిగి స్థాపించబడగలవు.

శ్రీనివాస్: అగ్రేవర్ణ పాలనకాలంలో పేదజిల్లాలకు విద్యావ్యాప్తి నిమిత్తం ఇచ్చిన ధనసహాయం ఉపసంహరించుకొనబడిందా? ఆ సంగతి పరిశీలించగలం.

అన్వర్: ఈ పాఠ్యాయాల కొరత ఉన్నందువల్ల నిష్టపద్ధతిని ప్రవేశపెట్టరాదా? ఆలోచించగలం.

మహిమద్ బాస్: మంత్రిగారు తమ వినేకంపైనే ఆధారపడక నిపుణుల సలహాను తీసుకొనగలరా? నా వివేకంపైనే ఆధారపడుటలేదు. నిపుణుల సలహాలపై కార్యక్రమాలు నిర్ణయించబడినవి.

ప్రచారశాఖ డైరెక్టరు

ప్రభుత్వం అచ్చు వేయించిన ప్రశ్నలు లేవనెత్తి శ్రీ వెన్నేటి విశ్వనాథంగారి ప్రశ్నకు సమాధానంగా ప్రచారశాఖ డైరెక్టరును ఉద్యోగమునుండి తొలగించిన మాట నిజమేనని, ప్రభుత్వం తమ ఆనవరంవల్ల అట్లు చేసినదని తెలిపిరి. ఈ ఉద్యోగమునకు ఇంకొకరిని నియమించుటకుముందు ప్రకటించెదరా అను ప్రశ్నకు, ప్రకటించదలచలేదనీ, భారత ప్రభుత్వోద్యోగంలో ఉన్న ఒకరిని నియమించనలచినారనీ తెలిపిరి.

జమీందారీల రద్దు

మణిగట్టగారి ప్రశ్నకుకూడ ఇదే రీతిగా సమాధాన మిచ్చుచూ రెవిన్యూ మంత్రిగారు జమీందారీ రద్దు బిల్లుద్వారా 2810 ఎస్టేట్లను 7000 ఈనాము గ్రామాల ఈనాములను రద్దు చేయుచున్నారని తెలిపిరి. ఎన్ని ఎస్టేట్లలో శిస్తులు రెవిన్యూ శిస్తుకంటె ఎక్కువగా నున్నవో, ఎన్నిటిలో తక్కువగా నున్నవో ప్రభుత్వానికి సమాచారం తెలియదనిరి,

ఆంధ్ర హెరాల్డు నిషేధం

పద్యుల రమణారావుగారు సుదరాసు నుండి ప్రచురించుచున్న "ఆంధ్రా హెరాల్డు" అను ఇంగ్లీషు వారపత్రికను పనిచేయు ప్రజారక్షణ చట్టం ప్రకారం నిషేధించుచు, రమణారావుగారు ఇంగ్లీషులో విపత్రిక ప్రకటించరాదని ఉత్తరువు చేసిరి.

"కంట్రోలు రద్దువల్ల ధాన్యంధరలు దాదాపు రెట్టింపు అయినవి"

రాష్ట్రశాసనసభలో ఆహారశాఖామంత్రిప్రకటన

ఆహారపరిస్థితి ఇంకా క్లిష్టంగానే ఉన్నదని డా॥ రాజన్‌గారి వివరణ

మదరాసు, జులై 19: రాష్ట్రంలో ఆహార పరిస్థితిని గూర్చి శాసనసభలో ఆహార శాఖా మంత్రి డా॥ రాజనుగారు యీ దినమ ప్రకటన గావించిరి:

1947 సం॥న ఈశాన్యదిక్కు వర్షములు లేనందున వరి, జొన్నల పంటలు చెడిన పని, ఆలస్యంగా కురిసిన కొద్దిపాటివర్షం వల్ల పరిపంట కొంచెం బాగుపడెననిఅనేకపారు లిదివరకు తెలుపబడెను. 1947-48 సం॥ 4,005,000 టన్నుల ధాన్యం, 1,929,000 టన్నుల జొన్నలు, రాగులు వగయిరా పండునని అంచనా వేయబడెను. 1946-47 లో 49,00,000 టన్నుల బియ్యం 27,00,000 టన్నుల జొన్నలు వగయిరా పండెను.

1948 జులై 3 తేదీనరికి ప్రభుత్వంవారి వద్ద 463,641 టన్నుల ఆహారధాన్యాలు నిలవయున్నవి. (384,639టన్నుల బియ్యం. 17,503 టన్నుల గోధుమసరకు, 13,708 జొన్నలు. 47,770 టన్నుల మొక్కజొన్నలు.) ఇండియా ప్రభుత్వం వారు 1948 సం॥న 5 లక్షల టన్నుల ఆహారధాన్యాలు యీ రాష్ట్రానికి దిగుమతి చేయదలచిరి. అందు 2,34,000టన్నుల బియ్యం, 57,000 టన్నుల గోధుమ, 133,000 టన్నుల మొక్కజొన్న, 76,000 ఎర్ర జొన్నలు. ఇందు యింకను రావలసియున్న సరకు (జులై 1 నాటికి) 127,705 టన్నులు.

ధాన్య సేకరణ

ఇండియా ప్రభుత్వంవారు క్రమేణాకంట్రోలు తొలగించుచున్నందున, దాన్నను సరించి ప్రభుత్వంవారు రాష్ట్రంలో ధాన్య సేకరణ పద్ధతులు మార్చవలసివచ్చెను. 1947 డిశంబరు 28 నుండి ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, తంజావూరు అదనపు జిల్లాలలోను, తిరుచునాపల్లి, ద. ఆర్కాడు, మలబారు, నీలగిరిలందు తప్ప తక్కిన జిల్లాలలో తీవ్రతర ధాన్యసేకరణ నిలుపుదేయబడెను. తిరుచినాపల్లి ద. ఆర్కాడులందు 14 మార్చినుండి నిలిపివేయబడెను. నిలిపివేసిన జిల్లాలలో అదనంగా ధాన్యం వున్న మధ్య తరగతి పైతరగతి ఉత్పత్తిదారులవద్ద ఎకరానికి కొంత చొప్పున వసూలు చేయుచుండిరి. అదియు పంటలు చెడినందున 1948 జూను 1 నుండి నిలిపివేయబడెను. కనుక జులయి 3 తేదీ నరికి కరీఫ్‌సాలు ప్రారంభంలో నిర్ణయించినంత సరకు సేకరింపజాలక, 757184 టన్నులు బియ్యం 25,520 టన్నుల జొన్నలు రాగులు మాత్రం సేకరించబడెను. జులయిను ండి వచ్చే అక్టోబరులోగా 60,000 ట. మాత్రం సేకరింపబడగలవు. కనుక ఆహారధాన్యాల బడ్జెటు యిట్లున్నది:

జులయి 3 తేదీకి నిలవ టన్నులు	
యున్న సరకు	463,641
రానున్న దిగుమతులు	127,705
సేకరింపదలచిన సరకు	60,000
మొత్తం	651,346

రేషనింగువున్న ప్రాంతాలలో లేని ప్రాంతాలలోనుగూడ మొత్తం 86,011 ట. జులయి 3 వ తేదీతో అంతమయ్యేవారమునందు ఖర్చయినవి. ఈ లెక్కన యిక ముందుకూడ ఖర్చునునకుంటే, యిపుడున్న సరకు 18 వారాలు, అనగా నవంబరు మొదటివారంవరకు సరిపోవును. సెప్టెంబరు మధ్యలో మొదటికోత లగును. అప్పటి వరకు ఖర్చు ఎక్కువగానే యుండును.

రేషను పెంచించినందున కొంత ఖర్చధిక మగును. రిలీఫ్ దుకాణాలు యిపుడు 8500 వున్నవి. నీటిసంఖ్యగూడ పెరుగగలదు. కనుక బియ్యం ఖర్చుపెరిగి, వున్నసరకు అక్టోబరు మధ్యలోనే అయిపోవచ్చును.

బియ్యం రేషను మలబారు నీలగిరిలందు 6 నుండి 5 అం॥ లకు, రిలీఫ్ దుకాణాలలో 5 నుండి 6 అం. వరకును 18 జులయి నుండి పెంచబడెను. రేషనింగు పూర్తిగ అమలునందున్నప్రాంతాల బియ్యంరేషను 8 అం. లకు మించకపోయినా మొత్తం రేషను 10 అ॥ లకు, యితరచోట్ల 8 అం॥ లుండును.

పైరుతిదిక్కు వర్షాలు సంతృప్తికరముగ నేయుండి కాని, ముందిట్లుండునో చెప్పలేము. ఆహారపరిస్థితి సంతృప్తికరంగా నుండనవచ్చును. కాని ఈశాన్యపువర్షాలు బాగావస్తేగాని స్థైర్యంగా నుండలేము. కనుక అక్టోబరులోగా 2 నెలకు సరిపడే సరకు నిలవ యుంచుకోవాలి.

ధరవరలు

కంట్రోలు తొలగించినవెంటనే ఇంచుమించు అన్ని జిల్లాలలో కంట్రోలు ప్రారంభించుటకు పూర్వముండిన ధరలకన్న రెండింతలు ధరలు పెరిగిపోయినవి. లోటు జిల్లాలలోనే ముఖ్యంగా పెరిగినది. అదనపు జిల్లాలలో అంతగా పెరగలేదు. మన రాష్ట్రంలోనేకాదు, యితర రాష్ట్రాలలోనుగూడ పెరిగినవి. ధర పెరగకుండా ప్రభుత్వంవారు చేయవలసిందంతా చేస్తున్నారు. ప్రతిజిల్లాలో నుండవలసిన ధరలు ప్రకటించిరి. కాని ఆధరకు విక్రయించుకు ఎక్కువగా విక్రయించినవారందరికి శిక్షలు విధిస్తే, సరకు రహస్యంగా దాచేస్తారు. కంట్రోలు తొలగించిన ప్రయోజనం చెడిపోతుంది. కనుక ధరల కంట్రోలు ఆర్డరును విపరీతంగా అధిగమించిన వర్తకులపై కేసులుచేయ కలక్టరులకు ఉత్తరువు చేసితిమి. రిలీఫ్ దుకాణాలు పెట్టి కంట్రోలు ధరకు బియ్యం ప్రజల కందజేయుటద్వారా, ధరల పెంపకపు చెడుగు నివారింప నెంచితిమి. మొదట కొద్ది దుకాణాలు పెట్టిన తరువాత. అవసరమున్నన్ని దుకాణాలు తెరువమని కలక్టరులను కోరితిమి. ఇపుడు 8500 రిలీఫ్ దుకాణాలు రాష్ట్రమంతా గలవు. ఒక దుకాణం 500 కుటుంబాలకు సరఫరా చేయును. అనగా 4,250,000 కుటుంబాలకు సరకు అందుచున్నది. కుటుంబానికి 5 సరుంటూరనుకుంటే, 200 లక్షల జన సంఖ్యకు సప్లయి చేయగల్గుచున్నాము. అనగా జనసంఖ్యలో నూటికి 40 మందికి; ఉత్పత్తిదారులు కానటువంటి జనసంఖ్యలో 60% వంతు మందికి అందజేస్తున్నాం. రేషనింగు తొలగించాలను నిర్ణయమునకు యీసభవారామోదించిరి. అభుడు కంట్రోలుధరకు సరకు సహాయం చేస్తామని బాధ చేయలేదు. అయినా చాలమందికి అందజేస్తున్నాం.

రిలీఫ్ దుకాణాలు, మార్కెట్టులో ఎక్కువధరకు కొనలేని వారికొరకే ఉద్దేశింపబడినవి. ఎక్కువ ధరిచ్చి కొనగల వారే ధరలు పెంచుచున్నారు. పేదవారు రిలీఫు షాపులకుపోయి కొంటారు. వారికి రిలీఫ్ దుకాణంలో 6 అం. బియ్యం 2 అం. జొన్నలు తప్పక దొరుకును. రానున్న వారములందు యీ దుకాణాల సంఖ్య పెరుగును. కనుక యిందులో కొనేవారు, బయట మార్కెటులో కొనరు కనుక, బయటధర తగ్గవచ్చును. కోతలకు ముందు ప్రతీయేడు ధరలు పెరుగుచుండును. ఆ రీతిగ పెరుగుటతప్ప, విపరీతమయిన పెరుగుదల లేకుండా, రిలీఫ్ దుకాణాలు తోడ్పడగలవు.

దొంగ వ్యాపారం

అదనపు జిల్లాలనుండి వెలుపలకు రహస్యంగా బియ్యం ఎగుమతులు జరుగుచుండుట నిజమే. దాన్ని అరికట్టుటకు సివిలు సప్లయి శాఖ ఉద్యోగులనేకాక పోలీసు ఉద్యోగులనుకూడ నియమించితిమి. భారీ యెత్తున దొంగవ్యాపారం సుస్థిరంగా జరుగుచుండినచో, జిల్లాలందున్న చిన్న సిబ్బందితో అరికట్ట సాధ్యంకాదు. ప్రస్తుత పరిస్థితులలో దాన్ని కూడ అరికట్టుటకు చేయదగ్గదంతా చేస్తున్నాంకాని, ప్రజలు యిదివరకు కన్న యెక్కువ సహాయం చేస్తేకాని అది ఫలించదు.

జిల్లాలమధ్య రవాణా నిషేధం

జిల్లాలమధ్య రవాణా నిషేధం తొలగించినచో అన్ని జిల్లాలలో ధాన్యాలు సమానంగానుండి, ధరలు తగ్గునని కొందరు వాదించుచున్నారు. అది సరికాదు. లోటు జిల్లాలకు సరిపోవునంత అధికంగా అదనం జిల్లాలలో పండుచున్నచో ఆమాట నిజంకావచ్చు. అదనం జిల్లాలలో పంట, ఇండియా ప్రభుత్వంద్వారా తెచ్చున్న దిగుమతులు కూడా, లోటుజిల్లాలకు సరిపోవుటలేదు. అట్లాంటప్పుడు, జిల్లాలమధ్య రవాణా నియమాలు సడలించినచో, నీతిలేని వ్యాపారస్తులు సరకు దాచేసి విపరీతపు ధరలకమ్ముచు, అదనపు జిల్లాలలో వారికి గూడ సరకు చాలకుండా వారిని దుస్థితికి తెత్తురు. ధాన్యసేకరణ పూర్తిగ సరిగ్గ, పంటలు బాగా పండిన తరువాత, యీ రవాణా నిషేధం కూడ తొలగింపబడును. జొన్నలు రాగులస్థితి బాగున్నందున దత్తమండలాలలో బళ్లారి, అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, ఉత్తర ఆర్కాడు, నెల్లూరు, గుంటూరుల మధ్య జొన్నల రవాణా నిషేధం తొలగించబడెను. ధాన్యసేకరణకు అత్యవసరమైనచోట్ల తప్ప యితర జిల్లాలన్నింటా తాలూకాలు, గ్రామాలమధ్య రవాణా నియమాలు తొలగించబడెను. గుంటూరు నెల్లూరు జిల్లాలలో డెల్టాలనుండి, మెరకసీమలకు పోకుండా మాత్రం నిషేధం గలదు. ఎగుమతి తగిన ధాన్యం సేకరించబడినపిమ్మట ఆ జిల్లాలలోగూడ తాలూకా నిషేధ నియమాలు తొలగించబడును.

ప్రస్తుతం మదరాసు నగరంతో కలిపి 18 పురములందు మాత్రం స్టాచుటరీ రేషనింగు అమలుపరుచుచున్నది. ధరలు స్థిరంగా నుంచుటకును, ఉత్పత్తిదారులు గాని, మారుపేరుగాళ్లు గాని సరకు దాచియుంచకుండా వారించుటకును, ధరల కంట్రోలు ఆర్డరు, ఆహారధాన్యాల కంట్రోలు ఆర్డరు యింకా అమలునందుండాలి. పరిస్థితులను బాగా గమనించి, ఒడుదుడుకులులేకుండా కంట్రోలు పద్ధతులు నెమ్మదిగా తొలగించుటకు తన ప్రయత్నం చేస్తున్నాం.

ఇండియా ప్రభుత్వంవారు చేసిన సహాయం యీ సందర్భంలో చెప్పుట నా విధి. మొదట 150,000 టన్నులు మాత్రం మన రాష్ట్రానికి దిగుమతి కోటా నిర్ణయించేసరికి, చాలదని తెలుపగ 200,000 ట.లకు పెంచిరి. మరల చాలదనే సరికి 400,000 ట. లకు పెంచేరు. ఈశాన్యపు వానలు కొడినవని, యింకా చాలదని ఇండియామంత్రి మేమాసంలో ఇక్కడకు వచ్చినపుడు చెప్పేసరికి, యింకో లక్ష, మొత్తం 5 లక్షల టన్నులవరకు కోటా పెంచేరు. అందు 284,000 ట. బియ్యం, 57,000 గోధుమలు, 133,000 ట. మొక్కజొన్నలు, 76,000 ట. ఎర్ర జొన్నలు వచ్చును. ఉన్నసరకు అక్టోబరు సరికి అయిపోయిందని, రెండునెలలసరకైన నిలవా యుండాలని చెప్పి, మరికొంత అదనంగా పంపమని ఇండియాప్రభుత్వం వారిని కోరుచున్నాము, ఇదివరకువలె పంపువారనే అనుకుంటున్నాము.

తెలుగు జాతీయగీతం

రాష్ట్ర కాంగ్రెస్‌సంఘవిజ్ఞప్తి

విజయవాడ, జులై 17: ఆంధ్రప్రాంతానికి ఏ తెలుగుగీతాన్ని ప్రత్యేక జాతీయ గీతంగా యెన్నుకోవచ్చునో సూచించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని కోరారు. కాబట్టి ఆంధ్రదేశంలోని కవులు, పండితులు, గాయకులు. సంగీత విద్వాంసులు, తదితరులు ఆంధ్ర దేశానికి ప్రత్యేకంగా జాతీగీతాన్ని యెన్నుకోవడానికి సూచించి సహకరించగోరుచున్నాను. సూచించడంలో సమనించవగిన విషయాలు: గీతం విశేషించి స్తుతిగా ఉండరాదు; పాటలు త్రుంచివేయబడినట్లుగా ఖండిక, సంగీత శాస్త్ర సమ్మతంగా, వున్నత భావాలతో మనం సాంప్రదాయంగా గౌరవించ దగినదిగా ఉండాలి; జాతీయ భావాలతో, దేశభక్తి స్ఫురితమై ఉండాలి.

యీ విషయాలు ప్రభుత్వమే సూచించింది. అభిప్రాయములు, సూచనలు జులై మాసాంతంలోగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి చేరాలి, అధిక సంఖ్యాకులు ఏ గీతం సూచిస్తే దానిని మేము ప్రభుత్వానికి సూచిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి పీయలదెడ్డిగారు ప్రకటించుచున్నారు.

ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పడాలని నైజాంకు నిమ్నజాతుల హెచ్చరిక

లేకపోతే ప్రత్యక్ష ప్రతిఘటనోద్యమం ప్రారంభిస్తామని తీర్మానం

లింగాత్పురి పోలీసు స్టేషన్

సంస్థాన కిసాన్‌దళముల స్వాధీనం

బొంబాయి, జులై 17: ఔరంగాబాద్ జిల్లా లింగాత్పురి గ్రామ పోలీసుస్టేషనుపై కిసాను దళములు దాడిచేసి పోలీసులను బయటకు తరిమి దానిని వశపరచుకొన్నవని బొంబాయిలోని హైదరాబాద్ సంస్థాన కాంగ్రెసు కార్యాలయమువారు ఒక ప్రకటనలో తెలియజేసిరి. కిసాన్ దళములు పోలీసుస్టేషనును స్వాధీనం చేసుకొన్న తర్వాత గ్రామంలో పెద్ద ఊరేగింపు జరిపి స్టేషన్‌పై భారత జాతీయ పతాకను ప్రతిష్ఠించినవి. పతాకవందనం జరిగిన తర్వాత జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో స్వాతంత్ర్య సంపాదనకొరకు ఎటువంటి త్యాగము చేయుటకైనను సిద్ధమేనని ప్రయాణం తీసుకొనిరి. జాతీయగీతంతో సభ ముగిసెను.

కిసాన్ దళములచే రజాకార్ల హతం

పర్భనీజిల్లా వాజ్జాలీ గ్రామంపై యీ నెల 10 న ఒక రజాకార్లదండు దాడిచేసి ఆ గ్రామమును పూర్తిగా దోచుకొనుటకు ప్రయత్నించెను. ఈ వార్త తెలియగానే చుట్టుప్రక్కల గ్రామాలలో నున్న కిసాన్ దళములు వాజ్జాలీ గ్రామమునకువచ్చి రజాకార్లదండును ముట్టడించెను. రజాకార్లు బయటకు పోవుమార్గమును కొనక పరిగెత్త నారంభించిరి. పారిపోవుచున్న రజాకార్లను కిసాన్ దళములు వెన్నంటి తుపాకులు కాల్చినవి. ముగ్గురు రజాకార్లు మరణించిరి. అందులో ప్రముఖ గూండా నాయకులైన అబ్దుల్లా నూరుల్లాకూడ కలరు.

కాంగ్రెసువాది ఆస్థి జప్తు

ఆస్థి తాలూకాలోని ప్రఖ్యాత న్యాయవాదియు, సంస్థాన కాంగ్రెసు వర్కరు అగు శ్రీ నరహరిరావుగారి ఆస్థిని నిజాంప్రభుత్వం స్వాధీనం చేసుకొని రజాకార్లకు పంచిపెట్టెను. శ్రీ చింతామణిరావు ధర్మగోంకాక్ ఇంటిపై రజాకార్లు దాడిచేసి ఆస్థిని పూర్తిగా దోచుకొనిరి. ఆస్థి తాలూకా తాసిల్దారుదగ్గర ఉండియే రజాకార్లచే యీ పనులు చేయించెను.

ఇండియా ప్రభుత్వమునకు సంస్థాన కాంగ్రెస్ తొడ్పాటు

పటేలుకు దిగంబరరావుగారి తంతి

మదరాసు, జులై 16: హైదరాబాదు సంస్థానకాంగ్రెస్ కార్యాచరణ సంఘాధ్యక్షుడు శ్రీ దిగంబరరావుగారు సర్దార్ పటేలుగారికి ఈ క్రింది తంతివార్త పంపియున్నారు :—

"మీ పాటియాలా ఉపన్యాసము నందలి భావములు నిజామ్ నిరంకుశ పరిపాలనమును ప్రతిఘటించి పోరుచున్న హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్‌వారికి, హైదరాబాదు ప్రజలకు విశ్వాసము స్థైర్యము కలిగించునట్టివిగా నున్నవి. నిజాముకు సూచించిన ఉదారమైన షరతులను మీరు ఉపసంహరించుకొనుట సంతోషదాయకము. ఇంటనే, ఏమరతుగా హైదరాబాదు భారతయూనియనులో చేరుటయు, సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వ ఏర్పరుచుటయు, మతతత్వ ధోరణియైనట్టి ఖాసిస్టు శక్తులను అణచివేయుటయు అనునవి మాత్రమే సమస్యాపరిష్కార మార్గములు. ప్రజల స్వాతంత్ర్యమును, భారతయూనియను ఐక్యతను కాపాడుట కిదియే మార్గములు. ఈ పనిలో భారతప్రభుత్వమునకు సంపూర్ణముగా తోడ్పడ సంస్థాన కాంగ్రెసు కంకణము కట్టుకొన్నది. ఇండియా ప్రభుత్వమునకు సంస్థానకాంగ్రెసు సంపూర్ణముగా తోడ్పడును. సంస్థాన కాంగ్రెసువారు ప్రారంభించిన స్వాతంత్ర్య పోరాటము అప్రతిహతముగా సాగును. భారతయూనియను నుండి హైదరాబాదు వేరుచేయు ప్రయత్నములన్నియు ప్రతిఘటింపబడును. (యు. ప్రె.)

యేర్పేడు శ్రీ వ్యాసాశ్రమ స్థాపకులు శ్రీ శ్రీ స్వర్గు మహాదేవ స్వాములవారు కాశుర్యాశ్యమ మహోత్సవ ఆదరణార్థ సపరివారముగా కృష్ణమణీ తీరమునకు (విజయవాడ) 15న చేరిన యనులు చేరి పడిలి.

హైదరాబాద్‌కు నైజాం ఏజంట్ జనరల్ రాక

హైదరాబాదు, జులై 18: ఢిల్లీలోని నైజాం ఏజెంటు జనరల్ నవాబు ఫైజ్ జంగ్ బహదూరు నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చినాడు. స్వ. వి.

లక్నోలో నైజాం గూఢచారుల అరెస్టు

లక్నో, జులై 17: మహమ్మద్ యూసూఫ్ అనే ముస్లిం ఎడ్వకేటు, మరి 3 గురు ముస్లిములు నేడు అరెస్టుచేయబడిరి. వీరు ముసీదులలో రహస్య సమావేశములు జరుపుచు, హైదరాబాద్ నిధివసూలు చేస్తూ, గూఢచారులుగా ఉంటున్నారనే అనుమానంపై అరెస్టు చేయబడినారు.

జమీందారీరద్దు బిల్లు

చెన్నపట్నం, జులై 16: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, కిసాన్‌కాంగ్రెస్, జమీందారైతు సంఘముల తరఫున దుగ్గిరాల బలరామకృష్ణయ్య, ఇ. శివయూర్తిగార్లు, జమీందారీ రద్దుబిల్లు విషయమై ఈసంఘముల అభిప్రాయమును రాష్ట్రపతి రాజేంద్రబాబుకు తెలియచేయు నిమిత్తం నేడు ఢిల్లీ వెళ్ళిరి.

దక్షిణాపథానికి ప్రధాని నెహ్రూ రాక

చెన్నపట్టణములో కార్యక్రమ వివరాలు

న్యూఢిల్లీ, జులై 18: ప్రధాని పండిత నెహ్రూగారు జులై 24 ఉదయము మదరాసును చేరుదురు. జులై 27 నేడీన ఢిల్లీ తిరిగివచ్చును. జులై 25 న ఆయన కరైకుడిలో విద్యుత్ రసాయనిక సంస్థ శంకుస్థాపన గావించును. ఈశంకుస్థాపనా॥ అలగప్ప చెట్టియారుచే స్థాపింపబడినది.

మద్రాసులో ప్రధాని ఒక బహిరంగ సభలోను, ఒక మహిళాసభలోను ఉపన్యసించును. నెహ్రూ పేరియటులో మంత్రులతోను, అధికారులతోను సమాలోచనలు జరుపును. కాంగ్రెసువర్కర్ల సభలో పాల్గొనును. ప్రజల యోగక్షేమమునకై స్థాపింపబడిన కొన్ని సంస్థలను దర్శించును. గాంధిజీ, రాజాజీ చిత్రపటములను ఆవిష్కరించును. మద్రాసు కార్పొరేషను వారి సన్మానపత్రము నందుకొనును.

మద్రాసులోనుండగా రమ్మి దర్శనము చేసికొన నిర్వచలసినదని, మాట్లాడనిర్వచలసినదని బిల్లాలవారనేకులు ప్రధానికి ఉత్తరములు అసంఖ్యాకములుగా వ్రాయుచున్నారని పండిత నెహ్రూ స్వకీయ కార్యదర్శి మత్తయి గారు నేడు చెప్పిరి. మన మిత్రులు దయుకు ప్రధాని సంతోషించుచున్నను ఆయనకిదివరకే చేసినిండా పనియుండుట చేత మద్రాసుకు వచ్చుటకు ప్రజలు ఆనవసరముగా ద్రవ్యము ఖర్చుపెట్టుట ఆయనకు యిష్టములేదని మత్తయిగారు చెప్పిరి.

మద్రాసుకు వచ్చుచున్న యితర మంత్రులు

మద్రాసు, జులై 18: జులై 25-న కరైకుడిలో విద్యుత్ రసాయనిక సంస్థ శంకుస్థాపన సందర్భమున ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూగారిని కలిసికొనుడా॥ అలగప్ప చెట్టియారు నేటి సాయంకాలము మద్రాసు తిరిగివచ్చిరి. ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి, పరిశ్రమలశాఖ మంత్రి డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ, సర్ పి. సి. రాయ్‌గారలు కరైకుడి ఉత్సవములో పాల్గొనుటకు ప్రధానితో వస్తారని డా॥ చెట్టియారు చెప్పిరి. (అ. ప్రె.)

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జులై 17: ఈ రోజున కృష్ణానది నీటిమట్టం ఆనకట్టపై 7.1 అడుగులున్నది.

ఇండియా, పాకిస్థాన్లతో అమెరికా వ్యాపారం

వాణిజ్యసంఘ నివేదిక

న్యూయార్క్, జులై 18: ఇండియా, పాకిస్థాన్‌లతో అమెరికా వాణిజ్యాన్ని అభివృద్ధిచేసే విషయమై విదేశవాణిజ్య సంఘము (నేషనల్ ఫారిన్ ట్రేడ్ కౌన్సిల్) ఈ దేశ 10 సూచనలతో కూడిన ఒక నివేదికను అందచేసినది. ఈ నివేదికలో ఈ సంఘం ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల వాణిజ్య విధానాలు విదేశీ పెట్టుబడిదారులకు ప్రోత్సాహకరంగా లేవని విమర్శించి ఆ దేశాలలో 'జాతీయ కరణ' కార్యక్రమం ఎంతవరకు అన్వయిస్తుందో, ఎన్ని పరిశ్రమలు సొంత వ్యాపారస్థులకిందఉండగలవో తెలియజేయవలసినదని కోరినది. బ్రిటనుకు, బ్రిటిషు సామ్రాజ్యంలోని ఇతర దేశాలకూ ఇండియా ఇస్తున్న ప్రత్యేక సౌకర్యాల (ఇంపీరియల్ ప్రిఫరెన్సెస్) ను ఈనివేదిక నిరసించినది. ఇండియా, పాకిస్థాన్‌లలో పారిశ్రామిక యజమానులు కోరినట్లల్లారక్షణకుంకాలు మొదలైన సహాటిని విధించటం పారిశ్రామికాభివృద్ధికి మంచిదికాదని ఈ నివేదిక హెచ్చరిస్తున్నది (!) ఉభయ దేశాలలోనూ పన్నుల విధింపులు సొంత పెట్టుబడిదారులకు ప్రోత్సాహం ఇచ్చేట్లుగా ఉండటం అవసరమని ఈ నివేదిక కోరుతున్నది. ఇండియా, పాకిస్థాన్‌లలో అమెరికా వాణిజ్యం అభివృద్ధి చెందవలెనంటే ఈకింది 10 అంశాలను అనుసరించటం అవసరమని సూచించబడినది:

(1) ప్రాచ్యదేశాలప్రజలతో సహకరించటం—మార్షల్ పథకము, సాధారణ వాణిజ్య విధేచనలు అంగీకరించినంత వరకూ, చాలా ముఖ్యమని అమెరికా గుర్తించవలెను.

(2) ఇండియా, పాకిస్థాన్‌లతో వాణిజ్య నౌకాయాన, మిత్రత్వపు ఒడంబడికలను అమెరికా చేసుకోవలెను. ఇవి ఆ దేశాలకు ఇటువంటి సౌకర్యాలు ఇచ్చి ఆదేశాలలో తమ వ్యాపారస్థులకు అందరితోపాటు సమాన సౌకర్యాలు లభించేట్లు అమెరికా చేయవలెను.

(3) విదేశీయులు ఎక్కువగా పెట్టుబడులు పెట్టటానికి ప్రోత్సాహం కలిగేట్లుగా, ఇండియా, పాకిస్థాన్‌లలో వ్యాపారంమీదవున్న కంట్రోళ్ళను చాలా వరకు సడలించవలసిపుంటుంది. ఆ దేశాలలో సొంత వ్యాపారస్థులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలను ఇవ్వవలెను. ఆదేశాలు తమ వాణిజ్య, పారిశ్రామిక వ్యవస్థలలో తీసుకుని వచ్చేమార్పులు విదేశపెట్టుబడిదార్లకు ఆటంకంగానీ, నిరుత్సాహంకానీ, కలిగించేట్లు వుండకూడదు.

(4) విదేశాలనుండి ఇండియా, పాకిస్థాన్‌లకు పెట్టుబడిసరం నిరాటంకంగా వచ్చేటానికి వీలయినంత నిమిత్తం, రెండుదోష్లా పన్నులు విధించకుండా, అమెరికా ఆ రెండు దేశాలతోనూ ఒప్పందికలను చేసుకోవలెను.

(5) ఇండియా, పాకిస్థాన్‌లలో ఉన్న పన్నుల విధానాన్ని ఆ ప్రభుత్వాలు ఇంకా సులభతరంగాచేసి, వీలయినంత వరకూ పన్నులభారాన్ని తగ్గించి, వ్యాపారానికీ, పెట్టుబడిదారులకూ ప్రోత్సాహం ఇవ్వవలెను.

(6) ఈ రెండు దేశాలలోనూ విదేశయాత్రికులు వచ్చిచూసి సంతోషించదగిన వివిధ ప్రదేశాలను అభివృద్ధి చేసేవిషయం ఆలోచించవలెను. ఈ యాత్రికులవలన, దొరకటం దుర్లభంగాఉన్న విదేశద్రవ్యాలు సులభంగా లభించగలవు.

(7) బ్రిటనుకు, బ్రిటిష్ కామన్వెల్త్‌లో గల దేశాలకూ ఇండియా, పాకిస్థాన్లు ఇస్తున్న ప్రత్యేక వాణిజ్య సౌకర్యాలను, ఇండియా పాకిస్థాన్ల మధ్యగల వ్యాపార నిర్బంధాలను ఆదేశాలు క్రమంగా తగ్గించుకుని రావలెను. (యీ ప్రత్యేక సౌకర్యాలను ఇంకా కొంతకాలం కొనసాగించటానికి నిశ్చయిస్తూ ఇండియా ఆర్థికమంత్రి చేసిన ప్రసంగాన్ని ఈ నివేదిక నిరసించినది.)

(8) ఆ దేశాల్లో పరిశ్రమలను యెంత వరకు జాతీయం చేసేదీ దానికి సంబంధించి ఎటువంటి శాసనాలు చేయబడేదీ, కొంత కాలానికి నిశ్చయిస్తూ అమెరికాకు తెలియజేయవలెను. సొంత వ్యాపారస్థులకు ఆ కాలస్వతంత్రతలో యెంత అవకాశం ఉంచేది కూడా తెలియజేయవలెను.

(9) ఇండియా, పాకిస్థాన్ల సరుకులు అమెరికాలో ఇంకా ఎక్కువగా వాడబడేటట్లుగా, అమెరికాలోనూ, ఆదేశాల్లోనూ ఉన్న వ్యాపారస్థులు ఎక్కువ కృషి చేయవలెను.

(10) ఇండియా, పాకిస్థాన్, అమెరికాలలోని ప్రజల సంస్కృతులను, 'ఆర్థిక కార్యక్రమాలను', పరస్పరం తెలుసుకోవలెను. ఇది వాణిజ్య సంబంధాలు స్థిరపడుటానికి, ఒకరి వైఖరిని అర్థం చేసుకొనుటానికి ఉపయోగిస్తుంది.

ఇండియా, పాకిస్థాన్లు సహకరించుటం అవసరమని హెచ్చరిస్తూ ఈ నివేదిక హెచ్చరించినది.

భారతదేశానికి ఆటంశక్తి వ్యవహార కమిటీ

పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధకమండలియోచనలు

ఢిల్లీ, జులై 17: భారతదేశ పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధనామండలియొక్క పరిపాలకవర్గము నేడు ఢిల్లీలో సమావేశమైయా క్రింది ముఖ్యమైన సూచనలను ప్రతిపాదించెను.

భారతదేశములో పెట్రోలు సన్నగిల్లుచూలా తక్కువగానున్నది. కనుక, పెట్రోలుకు బదులుగా దానితో సమానమైన మరొక ప్రత్యామ్నాయ పదార్థమును తయారుచేయుటకు పరిశోధన చేయవలెను. హిమాలయ పర్వత ప్రాంతములలో ఒక పెద్ద పరిశోధనాలయమును నిర్మించుచివయమై ప్లాను తయారుచేయుటకు ప్రవీణులతో కూడిన కమిటీ నొకదానిని ఏర్పాటు చేయవలెను.

అస్సాంరాష్ట్రములో నేలబొగ్గునూ పెట్రోలును ఎంతసమృద్ధిగా లభించగలవో పరీక్షచేయుట కొక పరీక్షా కార్యాలయమును ఏర్పాటు చేయవలెను.

ప్రకృతి సిద్ధముగా, లభించెడి ఖారముల వినియోగమునుగూర్చి పరిశోధించుట కొక కమిటీని నియమించవలెను.

పై జెప్పిన శాస్త్రీయపరిశోధనమండలి పరిపాలకవర్గ సమావేశమునకు ఇండియా ప్రభుత్వ ప్రధాని పండిత జవహర్‌లాలు నెహ్రూ అధ్యక్షతవహించెను. నెహ్రూగారు తమ అధ్యక్షోపన్యాసములో యిట్లు చెప్పిరి.

ఆటంశక్తి వ్యవహారకమిటీ నియామకము

ఆటంశక్తి అభివృద్ధి విషయమై శ్రద్ధవహించుట అవసరము. ఇతరదేశాలతో ఈ విషయమై పరస్పరముగా వ్యవహరించుట అవసరమైయుండును. అట్టి ఆటంశక్తిని ఉత్పత్తిచేయుటకు కావలసిన ముడిపదార్థములు కొన్ని కావలెను. ఇందుకొరకై ఒక ప్రత్యేక ఆలోచనా పార్టుమెంటును ఏర్పాటు చేయవలెను. ఈ దేశములోని పరిశ్రమాభివృద్ధికి సన్నయిశాఖకు సంబంధించిన మంత్రివర్గపు డిపార్టుమెంటుతో సంబంధములు ఏర్పాటు చేయబడును. ఆటంశక్తి నిగ్రహచట్టమును వర్తింపజేయగల ఆటంశక్తి వ్యవహారకమిటీని ఏర్పాటు చేయువిషయమై ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నది.

ప్రస్తుతము ఆటంశక్తి పరిశోధనమండలి యొక్కటికలదు. ఇదికూడా యథావిధిగానే ఉండి ప్రభుత్వమునకు సలహాలు నిచ్చుచుండును.

నేలబొగ్గు పెట్రోలు

హీనరకమైన నేలబొగ్గు మనదేశములో అపారముగా ఉన్నది. ఈ రకపు నేలబొగ్గులోనుండి పెట్రోలును తయారుచేయవచ్చును. లక్షటన్నుల బొగ్గు పెట్రోలును తయారుచేయుటకు తగిన యంత్రాగారమును ఏర్పాటుగా స్థాపింపవచ్చునో, అట్టి యంత్రాగారముయొక్క ప్లాను యంత్రములన మోనాలు ఎట్లుండవలెనో నిర్ణయించి చూపుటకు అమెరికాలోని కొప్పర్స్ కంపెనీకి ఇండియా గవర్నమెంటు మరొక కంట్రాక్టు ఇచ్చినది. కొప్పర్స్ కంపెనీయొక్క ప్రతినిధులు దేశమంతటికిగా ఈవిషయమై పరిశీలన చేయుచున్నారు. ఫ్రెంచి ప్రతినిధులతోను, జర్మను ప్రతినిధులతోను కూడా సంప్రతింపుచున్నాము.

నేలబొగ్గు పెట్రోలు మాత్రమే కాక, పరుసలక్కాహోలును (మోటారు సారాయిని) చెరుకుఫ్యాక్టరీల మడ్డినుండి తీయుచున్నారు. కాని యితర వ్యవసాయక రద్దు పదార్థములనుండి కూడా తీయు విషయమై పరిశోధనలు జరుగవలెను. అవిషయమై ఆలోచించుటకు ఒక కమిటీ నియమింపబడినది. భవననిర్మాణ పరిశోధనలకై పూర్కీలో ఒక పరిశోధన కేంద్రము నెలకొల్పబడెను.

కమ్యూనిస్టు అరెస్టు

నిడుబ్రోలు, జులై 18: కమ్యూనిస్టు ప్రచారకుడు పెండ్యాల లోకనాథంగారిని పొన్నూరు పోలీసువారు, ప్రజారక్షణచట్టంక్రింద అరెస్టుచేసి, పొన్నూరు సబ్‌జైలు నందుంచిరి. (స్వ. వి.)

జనము పరిశ్రమను ఉదహరించింది. "ప్రపంచంలో వాడబడే జనములలో 100 కి 90 మంతులు ఇండియా పాకిస్థాన్లనుండే వస్తున్నది. కాని దేశవిభజన తరువాత, జనము పండే భూమిలో అత్యధికభాగం పాకిస్థాన్‌లోకి పోగా, జనము నేతయంత్రిలోకి 107 కి 108 ఇండియాలోకి వచ్చినవి. ఈ రెండు ప్రభుత్వాలు సహకరించి జనకట్టివలెనే జనము వ్యాపారం సుస్థిరంగా సాగించకపోతే, ఆదేశాల్లో నజనము బాధలు ఇతర కృత్రిమ పరిస్థితులను ఉపయోగించటం ఎక్కువై చివరకు జనము వ్యాపారమే కొట్టివేతగలరు" అని ఆ నివేదిక హెచ్చరించినది.

కర్నూలు జిల్లా ప్రజలకు అదనంగా వైద్య సౌకర్యాలు

జిల్లా ఆస్పత్రిలో గర్భిణులకు, బాలింతలకు చికిత్స, ప్యాపలిలో క్షయ ఆస్పత్రి ఏర్పాట్లు

కర్నూలు, జులై 18: రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థులకు వైద్యసహాయం విరివిగా లభించునట్లు చేయుటకుగాను గ్రామములలోని వైద్యాలయముల సన్నిధిని తన యావదుపన్యాసం క్రిందికి తీసుకొన తలపెట్టినది. కాని, ఆర్థికపరిస్థితి అనుకూలముగ నుండుటచే ఆ కార్యక్రమము వాయిదాపడినదని, అయినను ప్రస్తుతమున్న వైద్యాలయముల వల్లనే అధిక ప్రయోజనము కలుగుటకు ఏర్పాట్లు త్వరలో జరుగునని, గ్రామీణవైద్యసహాయం చాలా ముఖ్యమైన విషయమని సర్జన్ జనరల్ భాటియాగారు నిన్న నిచ్చట భారతీయ వైద్యమండలి కర్నూలు శాఖవారి సమావేశములో మాట్లాడుచు నుడివిరి.

డాక్టరు జి. ఎస్. జానీగారు ఇచ్చట వైద్యుల తరఫున సర్జన్ జనరల్‌గారికి మెమొరాండం సమర్పించుచు, ప్యాపల్లిలో క్షయాసుపత్రి స్థాపింపవలెనని, గ్రామ వైద్యాలయములకు ప్రభుత్వము సహాయముగా నిచ్చు మొత్తములు లెక్కింపు చేయవలెనని ఇత్యాది కోర్కెలు విన్నవించిరి. సర్జన్ జనరల్‌గారు ఉపన్యసించుచు స్థానిక ఆస్పత్రిలో రాకుండా నివారింపదగిన టైఫాయిడ్, మలేరియా మొదలైన వ్యాధులవారా రెక్కువగ నుండిరని, ప్రస్తుత మిచ్చట కలరా ప్రబలముగా నున్నదని, దీనిని అరికట్టుటకు వైద్యులందరు సమష్టిగా కృషిచేయ వలెను కొనుట సంతోషకరముగా నున్నదనిరి. వ్యాధులు రాకుండా నివారించు పని ప్రజాసంస్థలన్నిటి సహకారముతో జరుగవలసినది. చికిత్స విషయమున ఈ జిల్లాలోని ఆస్పత్రులు, చిన్నవి పెద్దవి కలిసి కూడా చాలినన్నిలేవు. ప్రభుత్వం తాలూకా ప్రధాన స్థానములందలి ఆస్పత్రులను అభివృద్ధిపరుప నిశ్చయించినది. యీ పని త్వరలో ప్రారంభమగునని తలచెదను. గ్రామాలలో ఆరోగ్య కేంద్రములు ఏర్పాటు చేయు విషయమూకూడ ఆలోచనలో వున్నది. ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రములను కూడ చాలా ప్రాధాన్య మివ్వవలసి వున్నది. ఒక జాతి క్షేమము వ్యక్తుల ఆరోగ్యముపైనే ఆధారపడి ఉన్నది. మన దేశములో ఈవిషయమై రెడ్‌క్రాస్ సంఘము మాత్రమే కొంత పనిచేయుచున్నది. ఇటీవలనే మునిసిపాలిటీలు యిందుకు పూనుకొన్నవి. ఈ జిల్లా ఆస్పత్రిలో కాన్పులకు పూర్వము, తర్వాత చికిత్సచేయు యేర్పాట్లు జరుగు విషయమై శ్రద్ధవహించెదను. ప్యాపల్లిలో క్షయాసుపత్రి పెట్టు విషయములో సందేహము లేదు. అది త్వరలో నిర్మాణమగునట్లు చూడవలసి వున్నది. ఈ జిల్లాలో అసలు క్షయాసుపత్రులే లేకపండుటలోపము. కనుక జిల్లా ఆస్పత్రిలో కూడ ఒకటి యేర్పాటు చేయవలెను. స్థానికులు ఇందుకు ఆర్థిక సహాయము చేయవలెను. రాష్ట్రములోని కేంద్ర ప్రదేశములలో ఇట్టివి యేర్పాటు చేయుటకు ప్రభుత్వము యోచించుచున్నది. వృత్తిలో వున్న వైద్యులు తిరిగి కాలేజీలకు పోయి శిక్షణ పొందుటకు సదుపాయము లవసరం. వారు వైద్యవిధానములో జరుగుచున్న అభివృద్ధిని తెలుసుకొనుచుండవలెను. ఈ దృష్ట్యా ఇట్టి సంఘములు చాల అవసరము. వైద్యులు పేటిలో విరివిగా చేరవలెను. వైద్యశాస్త్రములో భారతదేశము ఉత్కృష్ట స్థానము వహించినది. ఎల్లకాలము పాశ్చాత్యదేశములపై ఆధారపడక పురోగమించవలెను. అని సర్జన్ జనరల్ ఉపన్యసించెను.

స్వ. వి.

డక్కన్ స్టేట్సులోని కర్ణాట, మహారాష్ట్ర జిల్లాల విభజన

త్వరలో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుల సమావేశం

హుబ్లీ, జులై 18: ఈ తెరోత్తరాపనాధారము చేసికొని రాష్ట్రములను పునర్నిర్మించు నిర్ణయమును దృష్టిలోనుంచుకొని, భారతయూనియనులో కలిపివేయబడిన డక్కన్ సంస్థానములను కర్ణాటక జిల్లాలుగాను, మహారాష్ట్ర జిల్లాలుగాను విభజించువిషయ మాలోచించుటకు కర్ణాటక కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు నిజలింగప్పగారు మహారాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడగు వి. ఎస్. హుబేకారిని జులై 23, 24 తేదీలలో కలిసికొనుదురని తెలియుచున్నది. సాంగ్లీ సంస్థానవర్గ ప్రధాన పరిపాలకుడు మిరాజ్ చందానీ గారుగూడ పర్యవేక్షకు అహ్వానింపబడిరి.

తక్కావీ బుంబాల నిరాకరణ

నాగపూరులో ఇద్దరు రైతుల నిరాహారదీక్ష

నాగపూర్, జులై 18: వ్యవసాయ ఖర్చులకు గాను తక్కావీ బుంబ సహాయం కోరి నిరాకరింపబడిన ఇద్దరు ఉమ్రిలో తాలూకా రైతులు నిరాహార దీక్ష పూని 24 గంటల అనంతరం నేడు నాగపూరుజిల్లా మేజస్ట్రేటు జోక్యం ఫలితంగా దీక్ష విరమించిరి.

తమ కష్టములను రాష్ట్ర ఆహారశాఖా మంత్రికి విన్నవించుకొనుటకు వారంగీకరించిరి.

సంస్థానాల్లో ప్రజాస్వామ్యపాలన

(1-వ పేజీ తరువాయి)

గల సంస్థానాధిపతులు హోదా, విధిబాధ్యతలు ఏమిటి? జైనందిన పరిపాలనా వ్యవహారములలో మంత్రివర్గములకు రాజప్రముఖులకుమధ్య ఉండవలసిన సంబంధ బాంధవ్యములే మిటి? సంస్థానకూటముల రాజ్యనీతి, విధానము ఏవిధంగా ఉండవలెను ఇత్యాది మరికొన్ని ప్రశ్నలుకూడా చర్చించి సమాధానములను తేల్చుకొనడం అయినది. సంస్థానముల విషయంలో భారతప్రభుత్వం నిర్వహించతలపెట్టిన కార్య ప్రణాళికలో, ఇంతవరకూ, మొదటిఘట్టం సమాప్తమైంది; అది ఏమనగా ఛిన్నాభిన్నమై దేశమంతటా విస్తరించియున్న సంస్థానములను కొన్ని బలీయమైన కూటములకింద సంఘటితీకరించుట; ఇక ఈ కార్య ప్రణాళికలో మిగిలిఉన్న రెండోఘట్టం ఏమంటే, సంస్థానములలోనూ కూటములలోనూ పరిపాలనను ప్రజాస్వామిక పద్ధతి బద్ధం చేయుట. ఈ రెండుఘట్టములను దృష్టిలో పెట్టుకొనే, భారతప్రభుత్వ సంస్థాన శాఖవారు రాజప్రముఖులతో ప్రస్తుత సమావేశమును యేర్పాటుచేసిరి.

ఆర్థిక సాంఘిక వ్యవహారరంగములలో తమ అంతిమ లక్ష్యము లేమిటో నిర్వచించుచూ ఆయా సంస్థానకూటముల ప్రభుత్వములు వెంటనే తమ కార్య ప్రణాళికలను ప్రకటించవలెనని కోరినవి. కాని పేదప్రజలకు మేలుచేయవలెనన్న ఉత్సాహోత్తిరేకముకొద్దీ, ధనికులను దోపిడీ చేసే విధానములకు దిగువద్దని భారత ప్రభుత్వమువారు హెచ్చరికచేసిరి.

సంస్థానములు అంతర్విలీనం చేయబడిన కొన్ని రాష్ట్రములయొక్క ప్రధాన మంత్రులకూ, రాజప్రముఖులకూ కూడా పిలిచి గా ఇంకొక సమావేశం జరిగెను. ఈసమావేశంలో సంస్థానములనుండి రాజ్యాంగ పరిషత్తుకు ప్రతినిధులను ఎన్నుకొనే విధానం పునస్సమీక్ష చేయబడెను. ఇటువంటి పద్ధతిన సంస్థానాధీశులకూ ప్రజలకూ సీట్లను సమంగా పంపకంచేయడం బదులు సీట్లన్నీ ప్రజాప్రతినిధులకే ఇవ్వబడవలెనని ఒప్పందం జరిగినట్లు తెలియుచున్నది. అయితే, సంస్థానాధీశులు కూడా స్వయంగా ఎన్నికలకు నిలువవచ్చును; గెలిస్తే మిగతా ప్రతినిధులు అందరిలాగానే వారూ పరిషత్తుకు హాజరగుటకు అభ్యంతరం ఉండదు.

మదరాసు ధరలు

మదరాసు, జులై 19:

వేరుసెనగ: (143 పౌ 1-కి ఎక్సలోస్తా గిడ్డంగులు) మెక్కీ (సిల్బుటాక్సుతోసహా) బజారు రు. 145-8-0, 146-0-0 ఆఫీసువద్ద రు.

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (టాలోలో) (సిల్బుటాక్సుతో సహా) రు. 308-0-0 (గ్యారంటీ)

ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు కలది మొదటిరకం రు. 335-0-0

కొబ్బరినూనె (39 పౌను కలదబ్బా) రు. 27-0-0

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరన 1-కి ఎడ్వర్డు బొమ్మ సిల్బుటాక్సుతో సహా రు 75-8-0 పెల్లా బంగారు తులం 113-8-0 మూసబంగారు 111-4-0. వీసువెండి తులం 100-కి (నెడి) 176-0-0 తులం వెండి 1-13-0.

పంచదార

"కాన్పూరు" (2 వ) రు. 122-8-0, 123

"ఆయ్యూరు" (2 వ) 122-8-0, 123-0-0

నం: 1

పొగమబ్బు కాల్చే విషయములో తప్పక!

క్రొత్త సిగరెట్టు - నిజముగా మంచిది - న్యాయమైన ధర - మాగ్నమ్స్

Drapkins Number One Virginia Cigarettes

మాగ్నమ్స్ 3 అణాలకు 10

అమటులో ఉన్న బోట్లు స్థానిక పన్ను కాక

డ్రాప్‌కిన్స్

నంబరు ఒకటి సిగరెట్లు

సోల్ ఏజెంట్లు: డి. మాక్రాపోలో అండ్ కో., లిమిటెడ్.

బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మదరాసు.

మా ప్రత్యేక వర్షకాలపు ఆఫరు!

No. 3069 No. 3074

అన్ని 15 రాళ్ల వాచీలు 3 ఏండ్ల గ్యారంటీ.

ఇంకను ఇతర రకములు గలవు.

7¾" రెక్టాంగులర్ హైగ్రేడులేదు, 15రాళ్ళు, ఫాన్సీడయలు, రోల్డ్‌గోల్డు స్టీల్‌బ్యాక్....రు.90/-
5 రాళ్ళు రోల్డ్‌గోల్డు స్టీల్‌బ్యాక్ రు. 44/-
5 రాళ్ళు క్రోం.....రు. 36/-

10½"మోడర్న్ రౌండ్ వాటర్‌ప్రూఫ్, 7 రాళ్ళు, సెంటర్ సెకండ్, ఫాన్సీ డయలు, క్రోంస్టీల్‌బ్యాక్....రు. 55/-
సెంటర్ సెకండ్‌తో.....రు. 65/-

No. 3101

5¼"రెక్టాంగులర్. లేదడు, 15 రాళ్ళు ఫాన్సీ డయలు, ఆప్టిక్‌గ్లాస్, రోల్డ్‌గోల్డు స్టీల్‌బ్యాక్..... రు. 90/-

పై వాచీలన్నియు మోడరన్‌స్టైల్, కాస్టులతో సప్లయిచేయబడును.
ప్యాకింగు, పోస్టేజి, అదనము.

SANGHVI WATCH Co,
గ్రామ్: "DICTATOR" 170, Hornby Road, Fort, BOMBAY.

విశ్వాతిగాంచిన తక్కువ ఖరీదుగల కాఫీ.

అంతగా ధనికులుకానట్టి వారిదృష్టిలో శ్రేష్ఠమైన కాఫీలు తమకు అందుబాటులో లేనందుటయే ఒక కొరత. అయితే, ఇజినో-స్టెన్స్ రెడ్ లేబిల్-శ్రేష్ఠమైన కాఫీపు ఉండు కమ్మనివాసన, మేలైన రుచి, ఇందులో నున్నవి. అయినను అంత ప్రియమైనదిగాదు.

రెడ్ లేబిల్ చాలామంచిది. ఇచ్చే ఖరీదుకు శ్రేష్ఠమైనది.

మీకు మించిన సుందర్యాలనుబట్టి ప్లాకెట్టులబట్టి మాత్రిల్లా వేంట్ల ద్వారా క్రమముగా పట్టి చేయుజాలుకున్నాము. అందువల్ల అంగళ్ళలో ఎప్పుడైన రెడ్ లేబిల్ కాఫీ లేకపోయిన ప్లాకెట్టు లమీద కొపడక నమ్మింపవలెనని కోరుచున్నాము.

Stanes

దక్షణాదిలోని కాఫీలలో యోగ్యమైనది

మధుర ఏజెంట్లు:
ది స్టేన్స్ కాఫీ & జనరల్ ఏజన్సీ, 77, అమ్మాళ్‌సన్నధి స్ట్రీట్, మధుర.

ఉత్పత్తిదారులు: టి. స్టెన్స్ అండ్ కంపెనీ లిమిటెడ్ కొయంబత్తూరు, దక్షిణ ఇండియా.

ఒత్తిడి హెచ్చు: వసతుల లోటు

భారతరైల్వేల పరిస్థితి

ప్రజా సహకారమునకై విజ్ఞప్తి

చెన్నపట్నం, జూలై 18: "యుద్ధానంతరము, యుద్ధానంతరము రైలు ప్రయాణీకుల సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినది. రైలులో వెళ్లుచున్న సామానులు కూడా ఒకటిన్నర రెట్లు పెరిగినవి. కాని రైల్వే ఇంజన్ల సంఖ్య చాలా తగ్గిపోయినది. ఉన్న కొద్ది ఇంజన్లు పెట్టెలు కూడా తరుచు దెబ్బతినుచున్నవి. విదేశములనుంచి ఇంజన్లను దిగుమతి చేసికొనవలసను. కాని యుద్ధానంతర సమస్యలు చిక్కులు ప్రతిచేశమునకు ఉన్నవి. కావున దిగుమతులుకూడా తక్కువగుటయే కాక ఆలస్యముకూడా అగుచున్నది. ప్రయాణీకుల లేమియమును గమనించి, సాధ్యమైనంతవరకూ సర్దుకొని ప్రయాణము చేయవలెను అని దక్షిణభారత రైల్వే చీఫ్ ట్రాఫిక్ మేనేజరు సిడ్నీ స్మిత్ గారు కన్నెమేరా హోటలులో సర్ జఫ్రీ రేనాల్డ్స్ కిచ్చిన విడ్కోలు సందర్భమున ప్రసంగించుచూ చెప్పెను.

దక్షిణ భారత రైల్వేజనరల్ మేనేజర్ సర్ జఫ్రీరేనాల్డ్స్ తమ ప్రస్తుత పదవినుండి విరమించి, త్వరలో తాతా కంపెనీలో రైల్వేఇంజన్ల పరిశ్రమ శాఖకు ఆధిపత్యమువహించుటకు ఆహ్వానింపబడుటచే, వారినభినందించుటకు యం. యస్. యం. రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మేజర్ యస్. ఆర్. శర్మ ఈ సమావేశమేర్పరచిరి. సమావేశమునకు పత్రికాధిపతులు, పత్రికా ప్రతినిధులు, దక్షిణ భారతరైల్వే ప్రధాన అధికారులువచ్చిరి. మేజర్ శర్మ సర్ రేనాల్డ్స్‌ను అభినందించుచూ, పత్రికలవారు రైల్వే సమాచారములను ఉన్నవి ఉన్నట్లు ప్రచురించి రైల్వే పాలనకు సహకార మివ్వవలెనని కోరిరి. సర్ రేనాల్డ్స్ ఈ పదవిని వదలి ప్రస్తుతమే ఇంగ్లండుకు పోవుచున్నానియు, హాయి త్వరలోనే తమ గ్రాత్తిపదవిని స్వీకరింపవచ్చెదరనియు చెప్పిరి.

సర్ రేనాల్డ్స్ ప్రసంగించుచూ, రైల్వే విరమములను ప్రజలు ఎక్కువగా తెలిసికొనవలెననిరి. ప్రజలకు పరిస్థితి అర్థముకావలెను. పత్రికలవారు ఈ విషయములో రైల్వేకు ప్రజలకు చాలా సహాయము చేయవచ్చును. ప్రస్తుత పునరావాస సమస్యలు, పునర్నిర్మాణ సమస్యలన్నియు రైల్వేపై ఆధారపడి యున్నవని సర్ రేనాల్డ్స్ అనిరి.

శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్ సర్ రేనాల్డ్సును అభినందించిరి. మేజర్ శర్మకు పత్రికా ప్రతినిధులకు సర్ రేనాల్డ్సు కృతజ్ఞత తెల్పిరి.

రాజకీయబాధితులకు భూములు

దత్తమండలాలలో పాడువల్ల అట్టి లాభముండెడుగాన, రాజకీయ బాధితులకు 5 ఎకరాల పల్లంగాని, 15 ఎకరాల మెరకగాని యివ్వాలని ప్రభుత్వంవారు నిర్ణయించుట చాలదనియు, సలహా సంఘాలు సూచించినట్లుగా 12 ఎకరాల పల్లంగాని, 25 ఎకరాల మెరకగాని యివ్వాలనియు, కోరుచు, నివర్తి సంకట సుబ్బయ్య, ఎమ్. ఎల్. ఎ. గారు దత్తమండలాల శాసనసభ్యులందరి విన్నపమును రిజర్వ్యూ మంత్రి గారికిని, ప్రధానికిని అందజేసిరి. ఆ విషయం తిరిగి ఆలోచించుమని మంత్రి గారు తెలిపినట్లు తెలియుచున్నది.

గార్డుపై హత్యకేసు

రైల్వేపోలీసు జమాను హత్యకేసునందు ముద్దాయి అయిన ఎస్. ఐ. ఆర్. చీఫ్ గార్డునకు రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు సి. డి. వెంకట్రామనుగారు జామీనుపై విడుదల ఉత్తరువు చేసిరి. మొదట యింకో సెక్షనుపై ముద్దాయిపై నేరమారోపించబడెననియు, తరువాత కనిస్టేబులు చనిపోయినాక హత్యనేరం మోపబడెననియు, తన చర్యవల్ల హత్యసంభవించునని ముద్దాయి కపుడు తెలియదనియు, అందుచే జామీనుపై విడుదలకు న్యాయశాస్త్రమును ప్రతిబంధకం లేదనియు, తీర్పులో చెప్పెను. ఆగస్టు 2 తేదీన విచారణ జరుగును.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు

మదరాసులో నున్న కేంద్రప్రభుత్వ శాఖలను పోస్టులు టెలిగ్రాఫ్ పనివారు, పోర్టుట్రస్టు, పి. డబ్ల్యుడి మున్నగుచాటి కార్మికసంఘములసభ్యులుకొన్ని వేలమంది 14 వ తేదీన మెమోరియలు హాలునందు ఎం. రాధాకృష్ణపిళ్లై, మాజీ మేయరు అధ్యక్షతను సమావేశమయి పే కమిషను వారి శిఫార్సుల ప్రకారం కరువుభత్యాలు పెంచనందుకు విచారం తెల్పుచు, ప్రభుత్వంవారు శిఫార్సుల నంగీకరించియు, తమ ఉద్యోగులకు రాలనింది రాకుండా చేసే గోరకతనమును నిరసించుచు తీర్మానించిరి. ఉద్యోగులను యింకను విశిగింపక, నిడిచిపోయిన కాలానికిగూడ వర్తించేటట్లు కరువుభత్యాలు వృద్ధిచేయుచు గంటనే ఉత్తరువులు జారీచేయ కోరుచు తీర్మానించిరి.

సంగ్రహ వార్తలు

తిరుమల తిరుపతి దేవస్థానం కవిపండితులు నారాయణస్వామి నాయుడుగారు నగరి ఫిర్కా చెంచులను తనిఖీ చేయుటకుగాను యీ నెల 12 ఉదయం నగరి వెళ్లిరి. ఆ ప్రాంతాలలోని చెంచులు తమ బాలములకు నీరు అందుట లేదని కవిపండితులగారికి విన్నవించిరి. తమ సహాయం చేసెదమని వారు చెప్పిరి.

నరసాపురం పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు ఈ నెల 12 న జిన్నూరుకాల్వ శివారుగ్రామాలైన కొప్పర్రు, తేరపాలెం గ్రామాలకు వెళ్లిరి. నీరు తగినంతగా సరఫరాలేక ఆకుమళ్లు పాడైపోవుచున్నాయని ప్రజలు విన్నవించిరి. తగినంత నీరు సరఫరా అగు ఏర్పాట్లు చేసెదమని ఇంజనీరుగారు చెప్పిరి.

రాజోలులో గాంధీ స్మారక హిందీ పాఠశాల ప్రారంభోత్సవము ఈ నెల 13 న శ్రీమతి అత్యాం సత్యతీ దేవి గారిచే జరుపబడెను. ఈపాఠశాల కనుబంధముగా ఒక వసతిగృహంకూడ ప్రారంభింపబడెను. ఈపాఠశాల స్థానిక మహిళాసంఘం ఆధ్వర్యమున నడుపబడుచున్నది.

హుజూరాబాదు కో-ఆపరేటివ్ స్టోర్సు ప్రథమ మహాజనసభ జులై 11 వ తేదీన సమావేశమై ఐ. మల్లన్న, ఆర్ గూళప్ప సీతారామరావు జి. లోటప్ప యం. భీమప్ప జనాబ్ సామన్ సాహెబు బషీర్ సాహేబు గార్లను డైరెక్టర్లుగ ఎన్నుకొనిరి. ఈస్టోర్సు 1942నుంచి 1947 వరకు 28499-14-0 నికరలాభము గడించినది.

దివితాలూకా శ్రీకాకుళంగ్రామంలో జైనీడు వెంకటేశ్వర్లు, దానభనేని లక్ష్మీనారాయణగార్ల ప్రోత్సాహముతో ముదిరాజ సంఘమువారు మహాత్మా గాంధీగారి శిలావిగ్రహమును ప్రతిష్ఠించిరి. ఆత్కూరి రామయ్యగారు అధ్యక్షతను జరిగినసభలో జైనీడుమస్తానయ రావుగారు గాంధీగారిని గూర్చి ఉపన్యసించిరి.

తాడిపత్రి ఉన్నతపాఠశాల డ్రాయింగు మాష్టరు పండిత అల్లంబరం శ్రీనివాసయ్యగారు జులై 13 వ తేదీన తిరుపతిలో దివంగతు లైరి. 20 సంవత్సరములుగా తాడిపత్రిలో ఉపాధ్యాయులుగ నుండిరి. వీరి వయస్సు 50 వత్సరములు.

కోనసీమ తంతి తపాలాశాఖ పనివారు యీ నెల 11 న శ్రీ బి. ఎన్. శాస్త్రిగారి అధ్యక్షతను అమలాపురంలో సమావేశమై తంతి, తపాల పనివారలకు వేతనసంఘ సిఫార్సుల ననుసరించి కరువుభత్యము యివ్వవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి.

పొన్నేరితాలూకా కాంగ్రెసు సంఘమునకు అధ్యక్షులుగా కె. వేణుగోపాల రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్. మునిస్వామి మొదలియార్, కార్యదర్శిగా ఎం. మునిరామయ్య, సహాయకార్యదర్శిగా చంగల్వరాయమొదలి, కోశాధిపతిగా ఎన్. కె. రామస్వామిపిళ్లైగార్లు ఎన్నుకొనబడిరి.

ఇచ్ఛాపురం తాలూకా కమతాయి పుట్టుగ అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వమువారు రు 1100లను మంజూరు చేసినారని తాలూకా కాంగ్రెసు కార్యాలయ కార్యదర్శిగారు వ్రాసిరి:

రాజోలుతాలూకా హిందీ ప్రచారకుల, విద్యార్థుల సమావేశం శ్రీగద్దె పట్టాభి రాజారావుగారి అధ్యక్షతను, యీ నెల 11న రాజోలులో జరిగెను. రాజోలులో ఉన్నత హిందీ పరీక్షా కేంద్రమును ఏర్పాటు చేయవలెను. విద్యార్థులకు సులభముగా లభించు గ్రంథములనే పాఠ్యగ్రంథములుగా నియమించవలెను. రాష్ట్రంలో ఒక ప్రచారక శిక్షణ కేంద్రమును ఏర్పాటుచేయవలెను. అని తీర్మానించిరి.

చికిత్సా కేంద్రాలు

యుద్ధానంతర అభివృద్ధి కార్యక్రమము ననుసరించి ప్రభుత్వంవారు స్థాపింపదలచిన వైద్యచికిత్స, ప్రజారోగ్య ప్రచార కేంద్రాలనుగూర్చి 15-10-47 తేదీనగావించిన ఉత్తరువులను మదరాసు ప్రభుత్వంవారు యిపుడు సవరించిరి. దీనిప్రకారం యీ దిగువచోట్ల గ్రామకేంద్రాలు స్థాపించెదరు:—

గుంటూరుజిల్లాలో తెనాలి తాలూకాయందు 6—ఈమని, చేగ్రోలు, అమర్తలూరు, సంగం జాగర్లమూడి, మాల్వూరు, కొల్లిపర.

కర్నూలు—నంద్యాల తాలూకా, మద్దూరు, గడ్డివోముల, పాణ్యం, గాజులపల్లి, బండిఆత్మకూరు, బయ్యపుకోడూరు.

ప్రకాశంగారు

ఆచార్య కృపాలినీగారు మదరాసులో నున్నపుడు కామరాజ నాడారుతోగూడ ప్రకాశంగారి బంగాళాకు రాత్రి 8 గం. పోయిరి. పంతులుగారు పార్టీవిరాటింపకి పోయినందున, వారినపుడు చూడలేక మరునాడు కృష్ణానదిగారి బసకుపోయి కొంతసేపు ప్రసంగించిరి.

But have you tried NIRMAL GLASSES

NIRMAL GLASS WORKS LTD. OLAVAKKOT, MALABAR.

THERE IS ONE LETTER THAT "Bentex" Stands Paramount

BENTEX BOMBAY 7.

మాని వీటా

విటామినులుగల తేనె, పండ్ల సర్బత్తు

ఇండియా లేకియ మధుర భక్ష్యములు, పండ్లరసములు, కొన్నెలు, ఫ్రూట్సులు, పిండివంటలు మొదలైన వాటికి తీపిని, మంచిరుచిని కలుగజేసి ఆదర్శప్రాయమైన వర్ధిల్లు.

TRADE HVB MARK

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
బెన్ అండ్ కో. లిమిటెడ్, పోస్టు బాక్సు 63, మదరాసు

బ్రాంచీలు: విశాఖపట్నం, కాకినాడ, పుదుచ్చేరి, సికందరాబాద్ (దక్కన్)

నులిపొప్పి, కడుపు పురుగులు, కడుపుఉబ్బరము, పణకు, దగ్గు, వాంతి, ఆకలిలేకపోవుట, ఇవిగాక, పిల్లలకు పండ్లు మొలిచేటప్పుడు కనబడే లక్షణాలు-ఈ మొదలయిన పిల్లల జబ్బులన్నిటిని పోగొట్టుచుండి.

IMPORTANT TO CHILDREN GRIPE WATER

భారత్ గ్రైప్ వాటర్
శిశు ఆరోగ్య రక్షణి

తయారు చేసినది:
ది భారత్ డ్రగ్ హౌస్,
మధుర.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
టి. యస్. సి. నాగలింగంపిళ్లై అండ్ సన్స్
కెమిస్ట్స్ మధుర

ఏజంట్లు: మద్రాసుసిటీ - మెసర్సు ఆర్కే & కో; వైనియప్ప నాయుడుపేట, మద్రాసు 3.
ఆంధ్ర - మెసర్సు గారిసన్ కామర్సు, గవర్నరుపేట, బెజవాడ.
సేలం, ట్రిచీ, కోయంబత్తూరు: కే. వీరాస్వామి, 15 ఉప్పరస్ట్రీట్, కోయంబత్తూరు.
సిలోన్ - ఏ. ఎం. ఆర్. ఎం. ముత్తుపళనియప్పచెట్టియార్, 343, కీమన్సుగేటు, కొలంబో.

ఇప్పుడే మంచి తరుణము

వివిధ ఎరువు మిక్స్‌చర్లు పొలములకు ఉపయోగించెడివి గ్యారంటీగా మా వద్ద తయారవుచున్నవి. వీటివల్ల మంచి ఫలసాయము పొందగలరు. వెంటనే సప్లయిచేయగలము.

నేషనల్ కెమికల్సు లిమిటెడ్,
హెడ్ ఆఫీసు: మచిలీపట్టణము.
మదరాసు — బొంబాయి.

రీటా తలవెంట్రుకలను పెంచును

రీజా కురుస్థలకు బలమునిచ్చి నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్‌టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, వేనుకొరుకు ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్తవ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకు వేలు వాడిసుణమును పొందియున్నారు. మీరుకూడా నేటినుండియే రీటా వాడుడు.

రీటా ప్రతివోటా దొరకును. వెల సీసా 15 అణాలు.

హిందీ, ఆంధ్ర, తమిళ, కన్నడ తారల ప్రశంస

లలితాపాపర్: ఉత్తమమైన హెయిర్‌టానిక్ కోరేవారికి రీటాకుమించినది మరేదీ లేదు. దానినివాడితే వారు మనమాతృభూమి అనేక శ్రేష్ఠమైన వస్తువులను ఉత్పత్తిచేయగలదని గ్రహించుకోగలుగుతారు.

శారదా జున్నార్కర్: నేను రీటాను వాడగానే తలవెంట్రుకలు రాలిపోవడం మానిపోయింది. నాటికి మృదుత్వం, నిగారింపు కలిగించే పదార్థాలు రీటాకు కలవు. రీటా అత్యద్భుతమైన హెయిర్‌టానిక్.

కె. ఈశ్వర్‌లాల్: రీటాను మా కుటుంబీకు లందరూ వాడుతున్నారు. బజారులో విక్రయించే హెయిర్‌టానిక్‌లలో రీటా ఉత్తమమైనదనే నా దృఢవిశ్వాసం.

సుశీల్‌కుమార్: రీటా శిరోజాల వృద్ధికి మిక్కిలి సంతృప్తికరమైన సాధనం. శిరోజాలు రాలిపోతున్నప్పుడు నివారణకు, బుద్ధి నైర్మల్యానికి ఎల్లరూ ఎప్పుడూ రీటానే వాడాలని శిఫారసుచేస్తున్నాను.

జయంత్: రీటా అత్యుత్తమమైనదని నేను యోగ్యతాపత్రం ఒసగుచున్నాను. అది పురుషుల శిరోజాల రక్షణకు సాటిలేనిదని నిస్సంశయముగా తెలుపగలను.

కన్నాంబ: రీటా నాకు పరిపూర్ణమైన తృప్తికలిగించినదని తెలుపుటకు మిక్కిలి సంతోషముగా నున్నది. అది నిజముగా అమోఘమైనది.

పుష్పవల్లి: నాకు సుమారు ఏడాదిగా తలవెంట్రుకలు రాలిపోతున్నవి. రీటా వాడినప్పటినుండియు, తలవెంట్రుకలు రాలుట తగ్గింది. ఇది చాల శ్రేష్ఠమయిన హెయిర్‌టానిక్ అని నా అభిప్రాయము.

సూర్యకుమారి: రీటా మంచి సువాసన కలిగి, వాడినవారికి ఎంతో చల్లదనమును చేకూర్చును. ఇకమీదట ఎల్లప్పుడు రీటానే వాడవలయునని నేను ఒక నిశ్చయమునకు వచ్చితిని.

కృష్ణవేణి: రీటా చక్కనిసువాసనకలిగి, మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. తలవెంట్రుకలను రాలకుండా చేసి, కొత్త వెంట్రుకలను పెంచుటకు రీటా సాటిలేని హెయిర్‌టానిక్.

ఆర్. పద్మ: నా ముఖ సౌందర్యమును పెంపొందించే శిరోజాలకు రీటాయే కారణము. స్వల్పకాలములోనే రీటా అద్భుతమగు సుగుణము నిచ్చినది.

వి. లక్ష్మీకాంతం: రీటా ఉపయోగించిన తరువాత నా తలవెంట్రుకలు రాలుట తగ్గి, కొత్తవెంట్రుకలు ఒస్తుగ పెరుగుచున్నందులకు చాల సంతోషముగనున్నది. రీటా అమోఘమైన హెయిర్ టానిక్ అని నా దృఢమైన నమ్మకము.

లక్ష్మీబాయి: తలవెంట్రుకలను పెంచుటకు రీటా అమోఘముగ పనిచేసినది.

వసుంధరాదేవి: శిరోజాలు దీప్తంగా నిగనిగలాడుతూ ఎదగడానికి, శిరోజ రక్షణకు రీటా సర్వోత్తమైనదిగా రుజువైనది.

రాజమ్మ: శిరోజ సంబంధమైన బాధల నివారణకు రీటా అమోఘమైనది. గుర్తించుకున్నాను. శిరోజవృద్ధికి, రక్షణకు ముఖ్యమైన వస్తువులు రీటాలో చేరివున్నవి. దీప్తు వినీలకుంతలాలు ఆశించే మహిళ లందరూ దీనిని వాడాలి.

వి. ఎన్. జానకి: శిరోజవృద్ధికి, శిరోజ రక్షణకు రీటా అత్యుత్తమమైనదని నేను కనిపెట్టాను.

ఎ.ఆర్. శకుంతల: రీటా నాశిరోజాల కెంతో మేలు చేకూర్చినదనే నా దృఢ విశ్వాసం.

రీటా హెయిర్ టానిక్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.